11th YEAR ANNIVERSARY
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 89 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట శుక్రవారం 5 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 89 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA FRI 5 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# రైతుల పరిస్థితి చూస్తుంటే 'సేవ్ ఏపీ' అనాల్సి వస్తోంది

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్
- చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను నీరుగార్చిందని విమర్శ
- ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, గిట్టుబాటు ధరపై స్పష్టత లేదని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రైతుల పరిస్థితిని చూస్తుంటే 'సేవ్ ఆంధ్రప్ర దేశ్' అనాల్సిన దుస్థితి నెలకొందని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, పండుగలా ఉండాల్సిన వ్యవసాయం దండగలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు.రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందని జగన్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత పంటల బీమాను ఒక హక్కుగా అందించామని, దీని కింద రూ.7,800 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాకు ఉరి వేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులుంటే కేవలం 19 లక్షల మందికి మాత్రమే బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పడం లేదని ప్రశ్నించారు.
ఎన్నికల ముందు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20,000 ఇస్తామని హామీ ఇచ్చి, రెండేళ్లలో రూ. 40,000కు బదులుగా కేవలం రూ. 10,000 మాత్రమే ఇచ్చారని జగన్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, దళారులు రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం హడావుడి చేసిందని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## త్వరలో టోల్‌ప్లాజాల వద్ద ఒక్క క్షణం ఆగకుండా సరికొత్త వ్యవస్థ



- లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన గడ్కరీ
- ఇప్పటికే 10 ప్రాంతాల్లో అమలు చేస్తున్నామన్న గడ్కరీ
- టోల్‌ప్లాజా వద్ద ఆగకుండా సరికొత్త ఎలక్ట్రానిక్ వ్యవస్థ

పెన్ పవర్ డెస్క్:టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు ఒక్క క్షణం కూడా ఆగకుండా ఉండేందుకు వీలుగా సరికొత్త ఎలక్ట్రానిక్ వ్యవస్థను మరికొద్ది నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

వివరాలు 2లో..

## వర్షించని మేఘం, శ్రమించని మేధావి...

### ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే



- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన
- ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్:కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని,

వివరాలు 2లో..

## కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

### పుతిన్ పర్యటనకు ముందు కలకలం



- విదేశీ ప్రతినిధులతో ప్రతిపక్ష నేత భేటీని కేంద్రం అడ్డుకుంటోందంటూ ఆరోపణ
- ప్రభుత్వం అభద్రతాభావంతో ఇలా వ్యవహరిస్తోందన్న రాహుల్ గాంధీ
- గత ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం ఉండేదని వెల్లడి
- రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటనకు ముందు రాహుల్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## సౌదీ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- అహ్మదాబాద్‌లోని విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్
- 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో సురక్షితంగా ల్యాండింగ్ అయిన విమానం
- తనిఖీల్లో ఏమీ లేదని తేలిన వైనం

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్ర యంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం

వివరాలు 2లో..




## అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి



- మాజీ సీఎం జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు
- జగన్ ఐదేళ్ల పాలనలో రైతులను మోసం చేశారని ఆరోపణ
- తాము అధికారంలోకి వచ్చాకే ధాన్యం బకాయిలు, పరిహారం చెల్లించామన్న అచ్చెన్న
- రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్

పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను 'అబద్ధాల అంబాసిడర్' అని అభివర్ణించిన ఆయన, రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంపై చేస్తున్న నీచ ఆరోపణలు, ఆయన ఐదేళ్ల అబద్ధపు పాలనపై ఆయనే బురద చల్లుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "జగన్ ఐదేళ్ల మోసపూరిత పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. రూ. 1,674 కోట్ల ధాన్యం

వివరాలు 2లో..

## తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్'... కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు టీడీపీ ఎంపీల వినతి


- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు
- రాయలసీమ అభివృద్ధి, మెరుగైన రైలు సేవల కోసం వినతి
- తిరుపతి స్టేషన్ ఏడాదికి రూ.250 కోట్ల ఆదాయం తెస్తోందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంత సమగ్రాభివృద్ధి లక్ష్యంగా తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నేతృత్వంలోని బృందం కేంద్ర రైల్వే శాఖ మంత్రి

వివరాలు 2లో..




# శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ పరిటాల మాధవరావు గారు

మరణం : 21-11-2025

మా అందరికి ప్రేమా ఆప్యాయతలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం అకాల మరణానికి చింతిస్తూ.... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... అశ్రునయనాలతో....

ఇట్లు :
కుటుంబసభ్యులు

పెద్దకర్మ : తేది : 06-12-2025 శనివారం
కందుకూరు సింహాద్రి నగర్‌లోని మా స్వగృహమునందు జరుగును.

## ఎడిటర్ వ్యూ

# నాయుడు గారి "ల్యాండ్ బ్యాంక్" వెనక ఉన్నదెవరు?

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా, రాకపోతే మరోలా ఉంటారన్నది అందరూ చెప్పే మాట. ప్రస్తుతం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాల వెనక అదృశ్య శక్తి ఏదో ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటి నుంచి కాదు.. సహజంగానే 1995 నుంచి ఆయన ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకం. ప్రయివేటు సంస్థలతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతారు. అందుకే ఆయన అధికారంలోకి రాగానే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేశారన్నది మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి వారు చెబుతున్న మాట. అందులో కొంత నిజమున్నా.. చంద్రబాబు ఆలోచనలు కూడా ఒకరకంగా కరెక్టేనని అనేవారు కూడా అనేక మంది ఉన్నారు.

**అభివృద్ధి చెందిన తర్వాత...**

ప్రభుత్వ రంగంలో ఉండేవారు కష్టించి పనిచేయరని, అదే ప్రయివేటు రంగంలో అయితే ఎక్కువ కష్టపడటమే కాకుండా సంపద సృష్టిలో వారు వేగంగా స్పందిస్తారని భావిస్తారు. అందులో ఏ మాత్రం తప్పులేదు. అయితే రాజధాని అమరావతి విషయంలోనూ చంద్రబాబు దూర దృష్టితోనే భూమూలను తీసుకుంటున్నారంటున్నారు. ఎందుకంటే.. తొలినాళ్లలో భూములు తీసుకోకపోతే రాజధాని అమరావతి అభివృద్ధి చెందిన తర్వాత అక్కడ భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అప్పుడు రైతులు కూడా ఇచ్చేందుకు అంగీకరించరు. అందుకే ముందుగానే అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేసి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే అది అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. తన ఆలోచన పవన్ కల్యాణ్ ముందు ఉంచబట్టే ఆయన కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించారంటున్నారు.

**వరసగా భూసమీకరణలు...**

అందులో భాగంగానే తొలి దశలో 34 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించినా.. రెండో దశలో 16,666 ఎకరాలు తీసుకుంటున్నా.. మూడు.. నాలుగు ఇలా అనేక దశల్లో భూసేకరణ ఉంటుందన్నది ప్రభుత్వ వర్గాల అంచనా. రాజధాని అమరావతిలో నిర్మాణాలు పూర్తి కావడానికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఈ మేడేళ్లలో ఇంకొన్ని వేల ఎకరాలను సేకరించి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే భవిష్యత్ ల్యాండ్ బ్యాంక్ గా ఉపయోగపడుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నట్లు అధికారులే చెబుతున్నారు. అయితే అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నిస్తున్న వారికి ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన పనిలేదని, తన పని తాను చేసుకుపోయే పనిలోనే చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే భూసమీకరణ అని చెబుతున్నారు. మొత్తం మీద చంద్రబాబు ఆలోచన కరెక్టే అయినా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు విఫమయ్యారనే వారు కూడా ఉన్నారు.

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి... ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజి తరువాయి

మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

# కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్, గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధులతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళ సాయంత్రం భారత్‌కు రానున్నారు. ఆయనకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం ఇరు దేశాల మధ్య అధికారిక సమావేశం జరగనుంది. ఈ కీలక పర్యటనకు ముందు రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

బకాయిలు పెట్టి రైతుల హక్కులను తాకట్టు పెట్టారు. కష్టకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఆయన హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో కూడా విఫలమయ్యారు" అని ఆరోపించారు.

తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "మేము అధికారంలోకి రాగానే ధాన్యం బకాయిలను, రైతు ఆత్మహత్యల పరిహారాన్ని వెంటనే చెల్లించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చాం. కేవలం 18 నెలల్లోనే మద్దతు ధరల కోసం రైతుల కోసం రూ. 800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచాం. రైతును రాజుగా చేసింది ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని వివరించారు.

జగన్ అబద్ధాలు, తమ ప్రభుత్వ వాస్తవాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే రావాలని జగన్‌కు అచ్చెన్న సవాల్ విసిరారు.

# తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్'... కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు టీడీపీ ఎంపీల వినతి

- మొదటి పేజి తరువాయి

అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ మేరకు ఒక సవివరమైన వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పందిస్తూ... రాయలసీమ ప్రాంతంలో 300 కిలోమీటర్ల పరిధిలో ఒక్క రైల్వే డివిజన్ కూడా లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. తిరుపతి స్టేషన్ ఏటా సుమారు రూ. 250 కోట్ల ఆదాయం ఆర్జిస్తూ, దేశంలోనే అత్యధిక ఆదాయం గల స్టేషన్లలో ఒకటిగా ఉందని గుర్తుచేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో, రాయలసీమలో సమగ్రాభివృద్ధి, సమర్థవంతమైన రైలు సేవలు అందించడానికి ఈ కొత్త డివిజన్ ఏర్పాటు చాలా అవసరమని తమ విజ్ఞాపనలో పేర్కొన్నట్టు వివరించారు. ప్రతిపాదిత బాలాజీ రైల్వే డివిజన్ 1,550 కిలోమీటర్లకు పైగా రైలు మార్గాన్ని కవర్ చేస్తుందని ఎంపీ వివరించారు. ఈ డివిజన్ ఏర్పడితే చెన్నై, బెంగళూరు, విజయవాడ వంటి ప్రధాన నగరాలతో పాటు కృష్ణపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. తిరుపతి%-%ఒంగోలు, పాకాల%-%ధర్మవరం, రేణిగుంట%-%యర్రగుంట్ల, నంద్యాల, నడికుడి, కృష్ణపట్నం వంటి ప్రధాన మార్గాలతో పాటు, ప్రతిపాదిత కడప%-%బెంగళూరు లైన్ కూడా ఈ డివిజన్ పరిధిలోకి వస్తాయని తమ వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

# త్వరలో టోల్‌ప్లాజాల వద్ద ఒక్క క్షణం ఆగకుండా సరికొత్త వ్యవస్థ

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యవస్థను ఇప్పటికే 10 ప్రాంతాల్లో అమలు చేస్తున్నామని, ఒక సంవత్సరం లోపు దేశవ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన అన్నారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుత విధానానికి స్వస్తి పలికి, ఏడాదిలో దేశవ్యాప్తంగా కొత్త విధానం అమల్లోకి రానుందని ఆయన స్పష్టం చేశారు. "ప్రస్తుత టోల్ వసూలులో ఉన్న విధానానికి బదులుగా కొత్త ఎలక్ట్రానిక్ విధానం అమలులోకి రానుంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత టోల్‌ప్లాజాల వద్ద ఎవరూ మిమ్మల్ని ఆపరు. దేశవ్యాప్తంగా దీనిని త్వరలో అమలు చేస్తాం" అని గడ్కరీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో రూ. 10 లక్షల కోట్ల విలువైన 4,500 హైవే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం, టోల్‌ప్లాజాల వద్ద ఫీజు వసూలు చేసేందుకు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ కార్యక్రమాన్ని ఎన్పీసీఐ తీసుకువచ్చింది. ఇది ఫాస్టాగ్ ద్వారానే పని చేస్తుంది. టోల్‌ప్లాజా మీదుగా వాహనం వెళ్లినప్పుడు ఆపాల్సిన అవసరం లేకుండానే యూజర్ బ్యాంకు ఖాతా నుంచి ఫీజు ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది.

# అల్లు అర్జున్ రూ.2 కోట్లు డిపాజిట్ చేశారు: పుష్ప-2 తొక్కిసలాట ఘటనపై దిల్ రాజు

పుష్ప-2 విడుదల సమయంలో గతేడాది సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన భాస్కర్ భార్య రేవతి మృతి చెందగా, వారి కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ విషాద ఘటన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా భాస్కర్ కుటుంబానికి అందుతున్న సహాయం, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు వివరించారు. దిల్ రాజు, భాస్కర్ మరియు ఆయన సోదరుడితో కలిసి మాట్లాడారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరాడని, ప్రస్తుతం కోలుకుంటున్నాడని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అల్లు అర్జున్ ముందుకు వచ్చి రూ. 2 కోట్లు డిపాజిట్ చేశారని చెప్పారు. దానిపై వచ్చే వడ్డీలో నెలకు రూ. 75 వేలు భాస్కర్ కుటుంబ ఖర్చులకు, శ్రీతేజ్ ఆసుపత్రి బిల్లులకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. మిగిలిన మొత్తాన్ని అసలులో కలిపి, ఆపై వచ్చే వడ్డీని ఏటా పెంచి అందించేలా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, ఆసుపత్రి ఖర్చుల కోసం అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఇప్పటికే రూ. 75 లక్షలు చెల్లించారని ఆయన తెలిపారు. ఇప్పుడు భాస్కర్ అదనపు సహాయం కోరుతున్నారని, ఈ విషయాన్ని అల్లు అర్జున్ దృష్టికి తీసుకువెళతానని దిల్ రాజు అన్నారు. శ్రీతేజ్‌కు అవసరమైతే ఏడాది పాటు రిహాబిలిటేషన్ సదుపాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి అల్లు అర్జున్, బన్నీ వాసుల సహకారం తమకు అందుతోందని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ తెలిపారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు చక్కదిద్దుతున్నారని, అయినప్పటికీ ఇప్పుడు అదనపు సహాయం అవసరమైందని ఆయన అన్నారు. శ్రీతేజ్‌కు ఆరు నెలల పాటు రిహాబిలిటేషన్ కొనసాగించాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని దిల్ రాజు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన అల్లు అర్జున్‌తో మాట్లాడారని భాస్కర్ తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు బాలీవుడ్ గ్లామర్

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకానున్న సల్మాన్, అజయ్ దేవగణ్**

**హైదరాబాద్‌లో భారీ ఫిల్మ్ స్టూడియోల ఏర్పాటుకు ప్రణాళికలు**

**భారత్ ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ స్టూడియో నిర్మించనున్న సల్మాన్**

**ఫిల్మ్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో అజయ్ దేవగణ్ ఒప్పందం**

**డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ సదస్సు**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు బాలీవుడ్ తారల మెరుపులు తోడవనున్నాయి. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా జరిగే ఈ సదస్సుకు ప్రముఖ నటులు సల్మాన్ ఖాన్, అజయ్ దేవగణ్ హాజరుకానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వీరిద్దరూ ఆసక్తి చూపడం గమనార్హం. హైదరాబాద్‌ను గ్లోబల్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం జరగనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి ఫిల్మ్ స్టూడియోలను ఏర్పాటు చేయాలని సల్మాన్ ఖాన్ యోచిస్తున్నారు. ఈ విషయంపై ఆయన అక్టోబర్ 30న ముంబైలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధిని ప్రశంసించిన సల్మాన్, రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు, నటుడు, నిర్మాత అజయ్ దేవగణ్ కూడా హైదరాబాద్‌లో అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో, ఫిల్మ్ సిటీని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, ఏఐ ఆధారిత స్మార్ట్ స్టూడియోల ఏర్పాటుతో పాటు ఫిల్మ్ ఇండస్ట్రీకి అవసరమైన నిపుణులను తయారుచేసేందుకు ఒక నైపుణ్యాభివృద్ధి సంస్థను కూడా నెలకొల్పాలని ఆయన భావిస్తున్నారు. ఈ ఏడాది జులైలో ఆయన ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయి తన ప్రణాళికలను వివరించారు. ఈ సదస్సులో "తెలంగాణ రైజింగ్ విజన్ 2047" డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. 2035 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే ఈ విజన్ లక్ష్యం. సల్మాన్, అజయ్ దేవగణ్ వంటి ప్రముఖుల భాగస్వామ్యం రాష్ట్ర సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### పీటీఎం కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా

# పవన్ రావడం ప్రజల అదృష్టం

**విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాలపై తల్లిదండ్రుల అవగాహన కోసమే పీటీఎం కార్యక్రమం.**

**మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక సంస్కరణల్లో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ ఒకటి.**

**స్థానిక శారదా హైస్కూల్లో నేడు జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 04:చిలకలూరిపేట: విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరిచి, వారి జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో పలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) కార్యక్రమం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడం.. తమ పిల్లలపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయాలన్న సదుద్దేశంతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**పవన్ రాక ప్రజల అదృష్టం..**

చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగే పీటీఎం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక అతిథిగా రానుండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, అప్పటి ఆయన బిజీ షెడ్యూల్ వల్ల అది సాధ్యపడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో రేపు ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్యక్రమంలో పాల్గొని, వారితోనే కలిసి భోజనం చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. పీటీఎం కార్యక్రమానికి విద్యార్థులు... తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తామని, పవన్ కల్యాణ్ అభిమానులు. జనసేన శ్రేణులు, టీడీపీ, బీజేపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ తర్వాత సమయం కేటాయిస్తారని, దాదాపు రెండుగంటల వరకు ఆయన పట్టణంలోనే ఉంటారని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ అభిమానులు.. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంయమనంతో వ్యవహరించి, విద్యార్థులు.. తల్లిదండ్రులతో పవన్ సమావేశానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి వెంట ఈ కార్యక్రమంలో డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డీఎస్పీ హనుమంతరావు, డీఈవో చంద్రకళ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బిజెపి నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, పోలీసులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిలకలూరిపేట బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 04:చిలకలూరిపేట : పేట బైపాస్ జాతీయ రహదారిపై గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం వివరాలు లభించిన సమాచారం మేరకు, ఈ ప్రమాదం గణపవరం బైపాస్ రోడ్డుపై జరిగింది. ట్రాక్టర్ లోడ్ తో నెమ్మదిగా వెళుతున్న ఒక కంటైనర్ లారీని, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన స్విఫ్ట్ కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు





భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది.గుంటూరు నుంచి ఒంగోలు వైపు ప్రయాణిస్తున్న స్విఫ్ట్ కారులో మొత్తం ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. కంటైనర్‌ను ఢీకొట్టిన ధాటికి కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు విషమం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# చంద్రబాబు పంచసూత్రాలు సాగుకు పంచ ప్రాణాలు

**రైతాంగాన్ని, వ్యవసాయాన్ని ఆదుకున్నానని జగన్ చెప్పడం..**

**దుక్కి దున్నకుండా విత్తు నాటకుండానే పంటలు పండుతాయన్నట్టుంది**

**అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. తన మాటల్లోని నిజం..**

**రైతాంగానికి తాను చేసిన ద్రోహం జగన్ కు బోధపడుతుంది**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 04:చిలకలూరిపేట : వ్యవసాయ రంగంపై జగన్ విమర్శలు అర్ధసత్యాలు.. అసత్యాలమయం. నోరు విప్పిన ప్రతిసారి అబద్ధాలు, తాను అపూర్వ సహోదరులమని జగన్ నిరూపిస్తున్నారు. మీడియా సమావేశాల్లో కాకుండా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. ఐదేళ్లలో తాను రైతులకు చేసిన మోసం, ద్రోహం జగన్ కు బోధపడుతుంది. 2019–24 మధ్యకాలంలో రాష్ట్రంలో సాగు సతికిలపడేలా చేసి. రైతుమెడకు ఉరి వేయడమే వైసీపీ ప్రభుత్వం సాధించిన రైతు సంక్షేమం. రైతాంగాన్ని.. వ్యవసాయాన్ని తానే ఆదుకున్నానన్న జగన్ వ్యాఖ్యలు.... దుక్కిదున్నకుండా... విత్తనం వేయకుండానే పంటలు పండుతాయి అన్నంత విడ్డూరంగా ఉన్నాయి. రైతులు గురించి మాట్లాడిన ప్రతిసారి తన హయాంలో రాష్ట్రం జాతీయస్థాయిలో రైతు ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో నిలిచిందన్న దానిపై ఎందుకు మాట్లాడటం లేదో జగనే చెప్పాలి. జగన్ వంచనతో నీరుగారిపోయి.. కష్ట కాలంలో ఉన్న రైతులకు కూటమిప్రభుత్వం అండగా నిలిచింది. అన్నదాతాసుఖీభవ సాయంతో సాగుకు చేయూతనిచ్చింది. 2019–24 మధ్య 10.22 శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును .. చంద్రబాబు తన రైతు సంక్షేమ విధానాలతో 15.40 శాతానికి చేర్చారు. చంద్రబాబు పంచసూత్రాలు.... సాగుకు పంచ ప్రాణాలు.తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాలు పొందటమే సరికొత్త సేద్యమనే నిజాన్ని రైతులు గ్రహించాలి, ఆ దిశగా వారి ఆలోచనలు కూడా మారాలి. రైతుల్ని రాజులను చేయాలన్న చంద్రబాబు ఆలోచన నిజం కావాలంటే ప్రతిరైతు పంచసూత్రాలపై అవగాహన పెంచుకొని ఆచరణలో పెట్టాలి. అన్ని రంగాలకు ధీటుగా వ్యవసాయం నిలవాలి అన్న గొప్ప ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు నూతన విధానాలను రైతులకు పరిచయం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రం అస్తిత్వాన్ని కోల్పోకూడదన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సాగుపద్ధతుల మార్పుదిశగా రైతాంగాన్ని సమాయత్తం చేస్తోంది. పండించిన పంటను వినూత్న విధానాలతో మార్కెటింగ్ చేసుకోవడంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. దళారులు, వ్యాపారుల ప్రమేయం లేని వినియోగదారుల అనుసంధానంతోనే రైతుకు నిజమైన మనుగడ. ప్రభుత్వ ఆలోచనలు, ఆర్థిక ఆసరా, సాంకేతికతతో అద్భుతాలు చేయగలమని ఆంధ్రప్రదేశ్ రైతులు నిరూపించాలి. 2047 నాటికి రాష్ట్ర జీడీపీలో వ్యవసాయరంగమే ప్రధాన వాటాదారు కావాలి. ” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 4:గురువారం, బాపట్లలోని శీలం వారి పాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, శాస్త్రోక్తరీతిలో వేద పండితుల మంత్రోత్సవాలతో డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమునుసమావేశ మందిరమును ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారని ఆయన తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత కార్యక్రమాన్ని ఆయన అధికారులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.బాపట్ల,డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును జిల్లా పరిషత్ సాధారణ నిధులు 10% సెక్టోరియల్ నుండి 15.15 లక్షలతో కార్యాలయం, సమావేశ మందిరం, మరుగుదొడ్లను నవీకరించినందుకు ఖర్చు చేయడమైనది ఆయన తెలిపారు. కార్యాలయ ఏర్పాటు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంక్షేమ పథకాల అమలుపై నిత్యం పర్యవేక్షణ చేయడానికి ఈ కార్యాలయాలు కీలక కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు.అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి జనార్ధన్ రావు, బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి, వీడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, బాపట్ల ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారుల



## ఘనంగా ఘంటసాల 103 వ జయంతి మహోత్సవము.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 4:మండల కేంద్రమైన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం ఎదుట మినీ ట్యాంక్ బండపై గల విగ్రహాలలో ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి 103వ జయంతిసందర్భముగా వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకులు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ముందుగా వంగర చలమయ్య సిద్ధాంతి పూలమాల వేసి పుష్పాలతో పూజ హారతులందించారు. ఈ సందర్భముగా విదేశీ యానం చేసి స్వదేశానికి విచ్చేసిన గొరిపర్తి బోసు, బండారు శ్రీనివాస రావు,మరో పలువురిని దుశ్శాలువాల తో పూల మాలల తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముద్దా లీలా మోహన రావు బొలిశెట్టి శ్రీ నివాస రావు,చందలూరి రామ కోటేశ్వరరావు,కటకం సాంబశివ రావు, జొన్నాదుల రామాంజనీయలు, కౌతరపు పార్థసారధి, కొన్నిపాటి చిదంబర రావు.తిరువీధుల బుల్లిబ్బాయి,ఆకురాతి హనుమంతరావు, వంగరనాగేశ్వరావు. చెన్నా వెంకట ఉమా మహేశ్వరావు,ఒగ్గి నాగ రాజా,చల్లా శ్రీనివాసరావు . పసుపులేటి శివ రామ ప్రసాద్. బూరెల రాంప్రసాద్.రావూరి సత్యన్నారాయణ మూర్తి.కటకం సాంబశివరావు, వేల్పూరు శ్రీనివాస రావు పూలదండలు వేసి నారు.ఘంటసాల పాటల ఆలపించి ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు

## స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 04.:భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వసంతాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా గ్రీన్ సిటీ స్కూల ప్రిన్సిపల్ పి సుశీల పర్యవేక్షణలో గుండి యశోద కనకరాజు కుమార్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్, మారుతి హరీష్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో భాగం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకిరామ్,గైడ్ కెప్టెన్ ఎం భవాని,జి సౌజన్య పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ బి రంజిత్ కుమార్, కాటన్ గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటి మెడల్

**బాపట్ల జిల్లాకు చెందిన కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్:**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 4:ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌లో 15 మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చెయ్యడం అభినందనీయం బ్రహ్మారెడ్డి వంటి వారిని ఆదర్శంగా తీసుకొని పోలీస్ సిబ్బంది క్రీడల్లో కూడా సత్తా చాటాలిజిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వంపోలీస్ సిబ్బంది క్రీడల్లో కూడా సత్తా చాటాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, తెలిపారు. స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డిని గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి, మెడల్ తో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో 2025 నవంబర్ 21 నుండి 23 వరకు నిర్వహించిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ %–% 2025లో పాల్గొన్నారు. 400 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్ ను 6.44 నిమిషాలలో పూర్తి చేసి బ్రాంజ్ మెడల్‌ను సాధించాడుజిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడం అభినందనీయమన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని 15 మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారని పేర్కొన్నారు



# నాగసరపు రామారావు 13వ వర్ధంతి సంస్మరణ సభ

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 4 : నరసరావుపేట లోని శ్రీ సుబ్బరాయ %డ% నారాయణ కళాశాల మాజీ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ నాగసరపు రామారావు 13వ వర్ధంతి సందర్భంగా కళాశాలలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ప్రస్తుత కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినని, నాగసరపు రామారావు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయనకు ఇందిరా ప్రియదర్శిని అవార్డు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం లభించినట్లు గుర్తు చేశారు. కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు, కూనిశెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వరరావు, బత్తుల వెంకట మురళీధర రావు, తాడేపల్లి వెంకట భావన్నారాయణ, ఊటుకూరి రంజిత్ కుమార్, పెనుగొండ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి తదితరులు పాల్గొని రామారావు సేవలను కొనియాడారు. నరసరావుపేట ప్రముఖులు, కళాశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఎం.ఆర్.కె. మూర్తి, పి. రామాంజనేయులు, లెక్చరర్లు ఆర్. రామసుబ్బయ్య, సిద్ధేశ్వర రావు, వై. రాజారెడ్డి, కె. పాండురంగారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.ఎస్. సుధీర్ పాల్గొన్నారు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



## నరసరావుపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిల్వ నీటిని తొలగించాలి




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 4 : నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ప్రకాష్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద స్థానికంగా పరిశీలన నిర్వహించారు. ఈ అండర్ బ్రిడ్జి వద్ద దీర్ఘకాలంగా కుంటలుగా నిలిచిపోయిన నీరు, దోమల పెంపకం, దుర్వాసనతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న నేపథ్యంలో ఆయన స్వయంగా అక్కడికి చేరుకున్నారు. నీటి నిల్వలను చూసిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులకు ఫోన్ చేసి తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు రోజూ ఈ మార్గంలో ప్రయాణిస్తారు. ఇలాంటి సమస్యలు ఎక్కడా ఉండకూడదు. వెంటనే నీటిని తొలగించి, శుభ్రం చేయండి అని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేటలో ఎక్కడా నీటి నిల్వలు, దోమల సమస్య ఉండకూడదన్నారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం ముఖ్యం. ఈ అండర్ బ్రిడ్జి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రైల్వేతో సమన్వయం చేస్తామని అయన తెలిపారు.

## వేగవంతమైన న్యాయం - లోక్ అదాలత్‌తో సాధ్యం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 4 : నరసరావుపేట జిల్లా కోర్ట్ ఆధ్వర్యంలో హైకోర్ట్ ఆదేశాల మేరకు గురువారం క్రైమ్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి మాట్లాడుతూ డిసెంబర్ 13, న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు మరియు అనేక ఇతర వివాదాలు పరిష్కరించబడనున్నట్లు అయన పేర్కొన్నారు. వివాదాలు వేగవంతంగా, పరిష్కారం కావడానికి లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకునేలా అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్జిలు ఆర్ ఆశీర్వాదం పాల్, ఏ సలోమి, ఎం గాయత్రి , పోలీసులు పాల్గొన్నారు

## నరసరావుపేట లింగంగుంట్లలో నూతన డిడిఓ కార్యాలయం ప్రారంభం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 4 : ఆంధ్రప్రదేశ్‌లో గురువారం ఒకేసారి 77 కొత్త డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డిడిఓ) కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని లింగంగుంట్లలో నూతన డిడిఓ కార్యాలయ భవనాన్ని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి పథకాల అమలు మరింత వేగవంతం కావాలని, ప్రజలకు అధికారులు సమీపంలో ఉండి సేవలు అందించేలా ఈ డిడిఓ కార్యాలయాల ఏర్పాటు దోహదపడుతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## సినీ హీరో సజ్జ తేజ ను అభినందిస్తున్న బ్రహ్మాం



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,4:తెలుగు సినీ హీరో సజ్జ తేజను జనసేన పార్టీ నాయకులు సోమరవుతు బ్రహ్మం మర్యాద పూర్వ కంగా నో హెూటల్ లో కలిశారు. ఈ సందర్భంగా తిరుమల..తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని తేజకు బ్రహ్మం అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లా డుతూ ఇంద్ర, హనుమాన్,మిరాకిల్ తదితర సినిమాల్లో నటిం చిన మీరు రానున్న రోజుల్లో మరింతగా అబి వృద్ధి చెంది పలు సినిమాలలో నటించి తెలుగు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించాలని కోరానన్నారు. అదేవిధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆయన అండగా ఉండాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## మానుకొండవారిపాలెంలో పేకాట దందా..

**ఎనిమిది మంది అరెస్ట్**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 04:చిలకలూరిపేట : రూరల్ పరిధిలోని మానుకొండవారిపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న వారి మీదపోలీసులు దాడి చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.9,250 నగదు, ఐదు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అమరావతికి చట్టబద్ధత: విభజన చట్ట సవరణ ప్రక్రియ వైకాపాలో అంతర్మథనం..

**రాచకొండ లక్ష్మయ్య..**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 04.కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఏపీ రాష్ట్ర విభజన చట్టం, 2014లోని సెక్షన్ 5(2)కు సవరణ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఈ పరిణామం వైకాపా వర్గాల్లో ఆందోళన ఇప్పటికే ఆందోళన మొదలైంది,ఈ చట్ట సవరణ ప్రక్రియలో ముఖ్యమైన దశలు కింద ఇవ్వబడ్డాయిఈ సవరణ ప్రతిపాదనకు ఇప్పటికే కేంద్ర న్యాయశాఖ ఆమోదం లభించింది తరువాత, కేంద్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదనను ఆమోదించాల్సి ఉంటుంది.మంత్రివర్గం ఆమోదం అనంతరం, సవరణ బిల్లును పార్లమెంటులోని ఉభయ సభల్లో (లోక్‌సభ మరియు రాజ్యసభ) ప్రవేశపెడతారు.పార్లమెంటు ఆమోదం పొందిన వెంటనే, ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం (గెజిట్) విడుదల అవుతుందని లక్ష్మయ్య అన్నారాష్ట్ర విభజన చట్టంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు (సెక్షన్ 5పార్ట్ 2 కింద 5(1): నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.పార్ట్ 2 కింద 5(2): సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంప్రతిపాదిత సవరణ ద్వారా అమరావతిని స్పష్టంగా పేర్కొంటూ విభజన చట్టంలో మార్పు చేయనున్నారసవరించిన 5(2): పార్ట్ 2 - 5(2) సబ్-సెక్షన్లో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనే వాక్యం స్థానంలో.అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటైంది,అని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య పేర్కొంటారుఈ చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడినప్పుడు, దేశంలోని వివిధ రాజకీయ పార్టీల మధ్య అమరావతి విషయంలో వైకాపా ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై తీవ్ర చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి ప్రాజెక్టును నిలిపివేయడం, రైతుల మీద చేసిన అమానుషం, అది భరించలేక గుండెపగిలి మరణించిన వారి గురించి జాతీయ స్థాయిలో మరోసారి చర్చకు వచ్చే అవకాశం ఉన్నందున, తమ గత నిర్ణయాలు 'చారిత్రాత్మక తప్పిదం'గా చర్చకు రావడం వైకాపా పెద్దల్లో భయం మరియు కలవరం కలిగిస్తున్నట్లు తెలుస్తోందని లక్ష్మయ్య అన్నారు . దానితో పాటు రిషికొండ మీద ప్యాలెస్ గురించి కూడా ప్రస్తావిస్తే మరింత నవ్వులపాలవుతాం అనే చర్చ వైకాపా వర్గాల్లో జరుగుతోందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

## సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం పున:నిర్మాణముకు రూ.2కోట్లు నిధులు మంజూరు



పేటసన్నేగండ్ల :స్వయంభు శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం పున:నిర్మాణముకు రూ. 2కోట్లు నిధులు మంజూరయ్యాయని కార్య నిర్వహణ అధికారి చావరపూ శివ నాగిరెడ్డి అన్నారు. కారంపూడి మండలం, పేటసన్నేగండ్ల గ్రామంలోని తమ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ... మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవాదాయ శాఖ (సిజిఎఫ్) నిధులతో రూ. 2కోట్లు న మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మ్యాచింగ్ కౌంటర్రిబ్యూషన్ గా రూ. 66, 67,000 లక్షలు భక్తులు ద్వారా విరాళాలు సేకరించాల్సిందిగా ఉందన్నారు. దేవాదాయ శాఖ నుండి సిజిఎఫ్ నిధులు రూ. 1,33,33000లక్షలు దేవాలయం పున:నిర్మాణముకు మంజూరయ్యాయని అన్నారు. మ్యాచింగ్ కౌంటర్రిబ్యూషన్ కు ఎవరైనా భక్తులు విరాళాలు అందజేయవచ్చని నాగిరెడ్డి కోరారు. స్వయంభు శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం పున:నిర్మాణముకు సహకరించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు,కార్యనిర్వాహణాధికారి చవరపూ శివ నాగిరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలి



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 4బాపట్ల: ప్రజా వ్యతిరేకతతో కాకుండా, ప్రజా నిర్ణయంతోనే పక్కన నూతన మాస్టర్ ప్లాన్ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ విధానంపై మరో నెలరోజుల పాటు గడువు పెంచడంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించాలని పురపాలక సంఘ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రంను తన వ్యక్తుల ద్వారా గురువారం అందజేయించారు. పట్టణభివృద్ధి ప్రణాళిక విభాగం ద్వారా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, నూతన రోడ్ల ఏర్పాటు, రహదారుల విస్తరణ జోన్ల విధానంపై ఆశాస్త్రీయంగా, లోపా భూయిష్టంగా ప్రణాళిక సిద్ధం చేయడం సరైన విధానం కాదని, భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులు పై అసౌకర్యం కలగకుండా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నం సతీష్ అధికారులకు వివరించారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నూతన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన తర్వాత బాపట్ల ప్రాంతంలో చిన్న,మధ్య తరగతికి చెందిన 2,3,లేదా నాలుగు సెంట్లు ఎన్నో తరాలుగా నివాసం ఉంటూ జీవనం సాగించు వారికి, నూతనంగా నిర్మాణాలు చేపట్టుటకు అనుమతులు లభించే విధంగా లేదన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారులకు వినియోగం కాకుండా పక్కనే నూతన రహదారులు ప్రతిపదన చేయడం అనాలోచిత చర్య అని, అవసరానికి మించి ప్రస్తుత రహదారుల విస్తరణ ప్రతిపాదనలు చేయడం సహేతుకంగా లేదన్నారు. పట్టణ అభివృద్ధి ప్రణాళిక జోన్ల ఏర్పాటు తాకరారుగా ఉన్నదని సరైన ప్రతిపదిక కనిపించలేదని వివరించారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ఆమోదం పొందితే ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజల నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ అభ్యంతర సేకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డులలో గ్రామ,వార్డు సచివాలయాలలో అవగాహన కల్పించే విధంగా మున్సిపల్ కమిషనర్,పట్టణ ప్రణాళిక అధికారి వారి నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ రఘునాథరెడ్డి ఉన్నతాధికారులతో చర్చించి గడువు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు

## స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 4 : నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రాంగణం వద్దకు వచ్చిన స్థానిక ప్రజలతో సరదాగా మాట్లాడుతూ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా అభినందిస్తూ, ఆయన నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు

## రాజకీయ చాణక్యుడు రోశయ్య సేవలు చిరస్మరణీయం:తూనుగుంట్ల సాయిబాబా



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,4:రాజకీయ చాణక్యునిగా మాజీ ముఖ్యమంత్రి,మాజీగవర్నర్ కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర కేంద్రమైన హైదరాబాదు నందలి రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభలో రోశయ్యకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ భారతీయ రాజకీయ నాయకునిగా ఆంధ్రప్రదేశ్ 15వ ముఖ్యమంత్రిగా 2009వ సంవత్సరం నుంచి 2010 సంవత్సరం వరకు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేశారన్నారు. తమిళనాడు గవర్నరుగా 2011 వ సంవత్సరం నుంచి 2016 వ సంవత్సరం వరకు,కర్ణాటక గవర్నరుగా 2011, 2014,2015, 2016వ సంవత్సరాల్లో అదనపు బాధ్యతలతో పనిచేశారని ఆయన చెప్పారు. శాసనమండలి సభ్యుడిగా ఆర్థిక మంత్రిగా అనేక పర్యాయాలు బడ్జెట్లు ప్రవేశపెట్టడం వంటి ఘనతలను సాధించటం విశేషమని సాయిబాబా పేర్కొన్నారు. 1933వ సంవత్సరం జూలై 4వ తేదీ అప్పటి గుంటూరు జిల్లా లోని వేమూరులో రోశయ్య జన్మించారని గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్ డిగ్రీని పూర్తి చేశారని సాయిబాబా గుర్తు చేశారు. 1968వ సంవత్సరంలో తొలిసారిగా శాసనమండలికి ఎన్నికయ్యారని,మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రహదారులు..రవాణా శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. ఆర్థిక మంత్రిగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2009,2010 సంవత్సరంలో పనిచేశారని సాయిబాబా పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి గా రోశయ్య వాక్చాతుర్యానికి, ప్రతిపక్షాలను ఎదుర్కొనే విధానంలో అత్యంత పేరు ప్రతిష్టలు పొందారని ఆయన తెలిపారు. 2018లో జీవన సాఫల్య పురస్కారం అందుకోవడం జరిగిందన్నారు. 2021 వ సంవత్సరం డిసెంబర్ 4వ తేదీ రోశయ్య కన్నుమూశా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజానికి కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శనీయమని తూనుగుంట్ల సాయిబాబా స్పష్టం చేశారు

## దివ్యాంగుల కష్టాలు గుర్తించిన ఏకైక నాయకుడు చంద్రబాబే

**ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 04:చిలకలూరిపేట : అన్నివర్గాల ప్రజల కష్టాలు, సమస్యలు ఆలకించి.. అందరికీ న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారని చెప్పడానికి విభిన్న ప్రతిభావంతులకు ప్రకటించిన వరాలే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇంద్రధనుస్సు పేరుతో తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చేసిన విభిన్న ప్రతిభావంతులు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత పాలకులు.. ప్రభుత్వాలు దివ్యాంగుల్ని కేవలం ఓట్లకోసమే ఆదరించాయని, టీడీపీ ప్రభుత్వం.. చంద్రబాబు నాయకత్వంలోనే వారికి మంచి గుర్తింపు లభించిందన్నారు. విభిన్న ప్రతిభావంతులుగా వారి సేవల్ని, తెలివితేటల్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం కూడా చంద్రబాబు ఆలోచననే ప్రత్తిపాటి చెప్పారు. తమలోని లోపాలను ఏమాత్రం లెక్కచేయకుండా, దిగులు.. ఆందోళన చెందకుండా సామాన్య ప్రజలకు ధీటుగా విభిన్న ప్రతిభావంతులు రాణిస్తున్న తీరు నిజంగా ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, విభిన్న ప్రతిభావంతులు నాయకులు బాణావత్ శివ నాయక్, విభిన్న ప్రతిభావంతులు పల్నాడు జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు , సత్తెనపల్లి చిన్న అప్పయ్య, వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నేడు సంతమాగులూరు కు ఇరువురు మంత్రులు సత్య కుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్ రాక



పెన్ పవర్, డిసెంబర్ 4, అద్దంకి : నేడు ఐదవ తారీకు శుక్రవారం ఇరువురు మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంతమాగులూరు లో నూతనంగా నిర్మింపబడిన ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సచివాలయం- 2 లను మంత్రులు ఇరువురు గొట్టిపాటి రవికుమార్, సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ లు ప్రారంభించనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల ను పంపిణీ చేయనట్లు తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలపై మంత్రి గొట్టిపాటి అర్జీలను స్వీకరిస్తారని ఆయన తెలిపారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరు కావాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చేవూరు వాసు రెడ్డి పాతమాగులురు సొసైటీ అధ్యక్షులు అట్లా వెంకటరెడ్డి తెలిపారు.

## బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావు నియామకం .. చెరుకూరి తిరుపతిరావు..



పెన్ పవర్ గుంటూరు, డిసెంబర్, 04.:భారతీయ జనతా స్థానిక జిల్లా కార్యాలయం వాజ్పేయి భవన్లో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావుని నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మైనార్టీల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ చేరవేసే విధంగా తెలియజేసి మైనార్టీలను భారతీయ జనతా పార్టీలో భాగస్వాములు చేస్తూ ఎక్కువమంది మైనార్టీలలో విశ్వాసం కలిగిస్తూ వారినందరిని పార్టీలో బలోపేతం చేయాలని దశా దిశా తెలియజేయడం జరిగింది. నూతనంగా నియమితులైన మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న సంక్షేమ పథకాలను అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను కూడా మైనార్టీలకు చేరవేసే విధంగా పనిచేస్తూ మైనార్టీల కోసం భారతీయ జనతా పార్టీ తీసుకువచ్చిన కార్యక్రమాలను పథకాలను వారికి తెలిపి భారతీయ జనతాపార్టీకి మైనార్టీ మోర్చా అండగా ఉంటుందని పార్టీలో పెద్దలందరినీ కలుపుకుంటూ పనిచేస్తానని తెలియజేయడం జరిగింది. నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ , రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ భాషా, జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపారాణి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా నాయకులు అబ్దుల్ కుద్దూస్, షేక్ రఫీ, గౌస్ పీరా, షేక్ బాషా, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, కార్యదర్శులు నారాయణరెడ్డి, దానబోయిన శివయ్య పాల్గొని అభినందనలు తెలియజేశారు

# తిరుపతి జిల్లాలో ప్రభుత్వ తో కలిసి 100 రోజుల క్యాంపెయిన్‌కు ప్రగతి సంస్థ మద్దతు.. డైరెక్టర్ కెవి రమణ.

శ్రీకాళహస్తి,పెన్ పవర్ , డిసెంబర్ 4 :భారత ప్రభుత్వం 2030 నాటికి దేశాన్ని బాల్యవివాహ రహిత దేశంగా మార్చాలనే అపూర్వ ప్రతిజ్ఞను వ్యక్తం చేసిన నేపథ్యంలో, తిరుపతి జిల్లా మొత్తం 'బాల వివాహ ముక్త్ భారత్' తొలి వార్షికోత్సవాన్ని శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీసులో నవంబర్ 27వ తారీఖున నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తిలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్ మరియు మున్సిపల్ ఆఫీసులో క్యాంపెయిన్ నిర్వహించి, విద్యార్థులు మరియు అధికారులతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.న్యూ ఢిల్లీలో జరిగిన 'బాల వివాహ ముక్త్ భారత్' తొలి వార్షికోత్సవ కార్యక్రమంలో కేంద్ర మహిళా %డ% శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి ప్రారంభించిన ఈ 100 రోజుల కార్యాచరణ, బాల్యవివాహాలకు దారితీసే మొత్తం వ్యవస్థను ప్రభావితం చేసే లక్ష్యంతో రూపొందించబడింది. దేశం బాల్యవివాహ నిర్మూలన దిశగా దృఢంగా పయనిస్తున్న వేళ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఇటీవల దేశం తన స్పష్టమైన విధానాలు, నిరంతర కృషి, గ్రామీణస్థాయి చర్యలతో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించే దిశగా ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు.జిల్లాలో బాల్యవివాహ నిర్మూలన కోసం విస్తృతంగా పనిచేస్తున్న ప్రగతి సంస్థ, ప్రభుత్వ '100 రోజుల ఇన్‌టెన్సివ్ అవగాహన కార్యక్రమం' ను జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు మరియు సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు ప్రకటించింది.జిల్లాలో బాల్యవివాహ నిర్మూలన కోసం ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న కృషిని అభినందిస్తూ, ప్రగతి సంస్థ డైరెక్టర్ శ్రీ కె.వి. రమణ మాట్లాడుతూ'మన జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టడంలో జిల్లా యంత్రాంగం చాలా చురుకుగా పనిచేస్తోంది. వారితో సన్నిహితంగా పనిచేయడం వల్లనే మనం ఇంత దూరం వచ్చాం. ఇప్పుడు దేశం మొత్తం ఏకమై, అత్యున్నత నాయకత్వం, మార్గనిర్దేశంతో భారతాన్ని బాల్యవివాహ రహిత దేశంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్న సందర్భంలో, 2030 కి ముందే ఈ నేరాన్ని పూర్తిగా అంతం చేయడంలో ఏ కారణమూ అడ్డంకి కాదు. ఒకప్పుడు అసాధ్యం అనుకున్నది ఇప్పుడు భారత్‌లో వాస్తవం అవుతోంది. ఈ చారిత్రాత్మక కృషిలో భాగస్వామ్యం అవుతున్నందుకు మేము గర్విస్తున్నాం" అన్నారు ప్రగతి సంస్థ, దేశవ్యాప్తంగా 250కి పైగా ఎన్‌జీవోలతో పనిచేస్తున్న భారత దేశంలోనే అతిపెద్ద శిశు సంరక్షణ నెట్‌వర్క్‌లలో ఒకటైన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామి సంస్థ. గత సంవత్సరంలో, ఈ నెట్‌వర్క్ క్రమబద్ధమైన కృషి ద్వారా దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా బాల్యవివాహాలను అరికట్టింది. 100 డేస్ క్యాంపెయిన్ లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో, దేవాలయాలు, మసీదులు,చర్చిలు, పెళ్లి మండపాలు, బ్యాండ్ పార్టీలు వంటి వివాహ సంబంధిత కార్యక్రమాలు,గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వద్ద కమ్యూనిటీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు 2026 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు కొనసాగుతుందన్నారు



## ఇరుగు పొరుగువారి హక్కులు. ఉద్యమం. జేఐహెచ్...



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 4 :ఆదర్శ పొరుగువారు-ఆదర్శ సమాజం అనే కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రజలలో తల్లిదండ్రులు,పొరుగువారిపట్ల మనం ఎలా వ్యహరించాలి, వారిపట్ల మనకున్న బాధ్యతల గురించి ముఖ్యంగా నేడు మానవసమాజం ఎలా ఉందంటే? ఒక యాంత్రిక జీవనం సాగిస్తున్నారనడంలో ఎలాంటి అనుమానానికి ఆస్కారంలేదని తిరుపతి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు షేక్ అమీర్ బాష తెలిపారు. కావున ఈ మానవ సంభందాలు పటిష్టంగా ఉంటే సమాజం నందనవనంగా ఉంటుందనేది ప్రగాఢ విశ్వాసం. కనుక పట్టణంలోని స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులకు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహరించిన ప్రతి ఒక్కరికీ జమాతే ఇస్లామీ హింద్ సంస్థ తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇందులో పాల్గొన్న వారు. గంగాదరం, సతీష్, జితేంద్ర, పరమానందం, ముహమ్మద్, ముజమ్మిల్ అహ్మద్, దావూద్, షబ్బీర్, అబ్దుల్ నాశిర్, అక్బర్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు

## 2026లో ప్రభుత్వ సెలవుల ఇవే.. ఉత్తర్వులు జారీ..




తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 4:డిసెంబర్ నెలలోకి వచ్చేశాం.. త్వరలోనే 2025 ఏడాదికి బైబై చెప్పి.. 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అంతా సిద్ధం అవుతున్నారు..ఇక, వచ్చే ఏడాది ఎప్పుడు సెలవులు ఉన్నాయి.. ఆ సెలవుల్లో ఏం ప్లాన్ చేసుకోవాలని ఎదురు చూసేవాళ్లు సైతం ఉన్నారు.. పబ్లిక్ హాలీడేస్‌లో ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లకు కూడా సెలవులు ఉండడంతో.. వాటికి అనుగుణంగా ఇప్పుడే.. ప్రణాళికలు చేసుకునేవారు కూడా ఉన్నారు.. ఇక, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026 సెలవులను ప్రకటించింది.. 2026లో మొత్తం 24 పబ్లిక్ హాలీడేస్‌ను ప్రకటిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం..

2026లో ఏపీ ప్రభుత్వం ప్రకటించిన సెలవులు..

పండుగ – తేదీ1. భోగి – జనవరి 142. మకర సంక్రాంతి – జనవరి 153. కనుమ –జనవరి 164. రిపబ్లిక్ డే– జనవరి 26

5. మహా శివరాత్రి – ఫిబ్రవరి 156. హోలీ – మార్చి 37. ఉగాది – మార్చి 198. రంజాన్ – మార్చి 209. శ్రీరామ నవమి %–% మార్చి 2710. గుడ్ ఫ్రైడే – ఏప్రిల్ 311. బాబు జగ్జీవన్‌రావ్ జయంతి – ఏప్రిల్ 512. బీఆర్ అంబేద్కర్ జయంతి – ఏప్రిల్ 113. బక్రీద్ – మే 2714. మొహర్రం – జూన్ 2515. ఇండిపెండెన్స్ డే – ఆగస్టు 1516. వరలక్ష్మి వ్రతం – ఆగస్టు 21

17. ఆగస్టు 25 18. శ్రీకృష్ణాష్టమి – సెప్టెంబర్ 4–19. వినాయక చవితి – సెప్టెంబర్ 1420. గాంధీ జయంతి – అక్టోబర్ 221. దుర్గాష్టమి – అక్టోబర్ 1822. విజయ దశమి –అక్టోబర్ 2023. దీపావళి – నవంబర్ 8వ24. క్రిస్మస్ – డిసెంబర్ 25ఇలా 2026లో మొత్తం 24 పబ్లిక్ హాలీడేస్‌ను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## గ్రామంలో చురుగ్గా పారిశుద్ధ్య కార్యక్రమాలు....



సీతారాంపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 04:స్థానిక గ్రామపంచాయతీలో చురుగ్గా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల రోడ్డు మార్గం వైపు ఉన్న మార్జిన్లు కంప చెట్లను తొలగించారు గురువారం ఉదయం ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఉద్యోగస్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కడవ కంటి భాగ్యమ్మ తెలిపారు. గ్రామంలో పలుచోట్ల మురికి కాలువలు మరియు చెట్లు తొలగిస్తూ శానిటైజర్ చేస్తామని పంచాయతీ కార్యదర్శి పిడుగు రవి తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో ఎటువంటి లోకా లేకుండా చేస్తామని తెలిపారు.

# కండలేరు జలాశయంను పర్యవేక్షణ చేసినకలెక్టర్ హిమాన్షు శుక్ల..

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 4. అవసరమైన చర్యలు తీసుకోవాలని జి ల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కండలేరు జలాశయ అధికారులను ఆదేశిం చారు. దిత్వా తుఫాను నేపథ్యంలో భారీగా కురుస్తున్న వర్షాలకు కండలేరు జలాశయానికి ఎగువ నుంచి వరదనీరు వచ్చి చేరుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం కండలేరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పరిశీలించారు. డ్యాం కెపాసిటీ, క్రస్ట్ గేట్లు, మోటారు పనితీరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కండలేరు జలాశ యంలో 60 టీఎంసీల నీరు ఉందని, ఎటువంటి ఇబ్బంది లేదని ఎస్ ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు కలెక్టర్ కు వివరించారు. ఎగువ నుంచి వస్తున్న వరదనీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశిం చారు. కండలేరు సమీప గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది అందు బాటులో ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా అన్ని సహా యక చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఆర్డీవో అనూషకు సూచించారు. ప్రధానంగా పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని గ్రామా ల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచిం చారు. రాకపోకలకు ఇబ్బం దులు లేకుండా బోట్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచిం చారు. కలెక్టర్ వెంట ఎస్ ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆర్డీవో అనూష, పలువురు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు



# మరమ్మత్తుల కోసం ఎదురుచూపు...

### సీతారాంపురం తహసిల్దార్ కార్యాలయం దుస్థితి...

సీతారాంపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 04స్థానిక తహసిల్దార్ కార్యాలయం మరమ్మత్తుల కోసం ఎదురుచూస్తూ ఉంది. భవనం నలువైపులా దెబ్బతిని ఎప్పుడు కూలుతుంది.అని ఉద్యోగస్తులు భయాందోళన చెందుతున్నారు. స్లాబ్ లోని కమ్మలు బయటకు వచ్చి పెచ్చులుగా ఉడుతూ ఉంది. ఇటీవల కురిసిన తుఫాను కారణంగా పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది కార్యాలయం లోపలే కాకుండా బయట కూడా నలువైపులా భవనం పరిస్థితి దారుణంగా ఉంది. ఈ విషయం ఎన్నిసార్లు ప్రచురించిన అధికారులు గాని నాయకులు గాని పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ఇప్పుడు కొడుతుందా అని బిక్కుబిక్కుమంటూ సిబ్బంది తన తన కార్యక్రమాలు సాగిస్తూ ఉన్నారు. అధికారుల కొంచెం స్పందించి తాసిల్దార్ భవనానికి మరమ్మత్తులు చేయవలసిందిగా కార్యాలయానికి వచ్చే గ్రామస్తులు కోరుతున్నారుల



## ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎన్.ఎస్.ఎస్



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 4,:గంగవరం మండలం లోని మేలుమాయి గ్రామం నందు ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పలమనేరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సభ్యులు అవగాహన కల్పించారు.మదర్ థెరెసా డిగ్రీకళాశాల విద్యార్థులు పలమనేరు ఎన్.ఎస్.ఎస్ క్యాంపు ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు ఏడు రోజులలో భాగంగా రెండవ రోజైన గురువారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురుంచి వివరించి,వాటి యొక్క విశిష్టతను తెలియజేసి, స్వచ్ఛభారత్ ఎలా పాటించాలన్న విధానాన్ని గ్రామంలోని వంద కుటుంబాలకు పైగా అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా విద్యాసంస్థల కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు,చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేంద్ర రెడ్డి మరియు గ్రామస్థులు వాలంటీర్లు పాల్గొన్నారు

## పౌర సేవల పర్యవేక్షణ కొరకు... డి డి ఓ.. కార్యాలయం ప్రారంభం..



సీతారామపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 04:రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డివిజనల్ డెవలప్మెంట్ ..కార్యాలయాల ప్రారంభత్సవం లో భాగంగా గురువారం సీతారామపురం మండల కేంద్రంలోని ఆర్ఎస్కే భవనంలో డిడిఓ కార్యాలయాన్ని ఇన్చార్జి ఎంపిడిఓ ఎం. చంద్రశేఖర్ ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకుల తో కలిసి ప్రారంభించారు. డిడిఓ కార్యాలయాల ప్రారంభత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని తిలకించారు. ఈరోజు పవన్ కళ్యాణ్ 77 డిడిఓ కార్యాలయాలు ప్రారంభం పర్వేక్షించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయం పెరగడం కోసం డిడిఓ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అభివృద్ధితో కూడిన మార్పుల కోసం డిడిఓ ద్వారా జరుగుతాయన్నారు. సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ రావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), సీనియర్ నాయకులు నేలటూరి జాషువా, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలసిందే!

### ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 డిమాండ్



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 4,:ఎటువంటి షరతులు లేకుండా జె.ఎల్.ఎమ్ గ్రేడ్-2లకు ఏపీఎస్ఈబి సర్వీసు రూల్స్ అమలు చేయాల్సిందేనని ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 జిల్లా అధ్యక్షులు బి.సంజీవ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. .సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుంచి జె.ఎల్.ఎమ్.గ్రేడ్ -2 లకు ప్రభుత్వం నుండీ తీవ్రమైన అన్యాయం జరుగు తోందని, విద్యుత్ ఉద్యోగులకు అమలవుతున్న సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా ప్రమోషన్లలో తమను వివక్షతకి గురిచేస్తూ విద్యుత్ యాజమాన్యం జె.ఎల్.ఎమ్ గ్రేడ్ -2ల పట్ల మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు.సచివాలయ వ్యవస్థ ద్వారా నియమింప బడిన ఇతర శాఖలకు మాతృశాఖలకు పాత సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రమోషన్లు గత 2 సంవత్సరాల క్రితమే పొంది ఉన్నారని గుర్తు చేశారు.ఉదాహరణకు అగ్రికల్చర్ అసిస్టెంట్, అనిమల్ హస్బెండరీ, కానీ విద్యుత్ యాజమాన్యం మాత్రం 5సంవత్సరాలుగా పని చేస్తున్న జె.ఎల్.ఎమ్. లను కన్వర్షన్ చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి క్యాడర్ ప్రమోషన్లో సంస్థ సర్వీసు రూల్స్కు అదనంగా మరో 2 సంవత్సరాలు ప్రతి ప్రమోషన్లో పని చేయాలని ఆదేశించడం అన్యాయమన్నారు.ఇప్పటికే 6సంవత్సరాలు పూర్తి చేసుకున్న మాకు ఎలాంటి షరతులు లేని సర్వీస్ రూల్స్ అమలు పూర్తిస్థాయిలో చేయాలని ఆయన డిమాండ్ చేశారు.న్యాయమైన మా సమస్యలను అత్యంత త్వరలోనే పరిష్కరించాలని, లేని పక్షంలో 5అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రూపొందించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు

### సీతారామపురం పీహెచ్సీలో విచారణ .. గుండెపోటు మరణం పై

# జిల్లా లెపర్సి. టీబి.. ఎయిడ్స్ అధికారి షేక్. ఖాదర్ వలి

సీతారామపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 04ఇటీవల సీతారామపురం బెస్త కాలనీకి చెందిన మారుబోయిన వెంకటరమణ అనే వ్యక్తికి గుండెపోటు రావడం తో కుటుంబ సభ్యులు స్థానిక పీహెచ్సీకి తరలించగా పిహెచ్సి లో సమయానికి సిబ్బంది ఎవరూ లేకపోవడంతో సమయానికి వైద్యం అందక మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన గురించి పలు వార్తా కథనాలు వెలువడటంతో జిల్లా ఉన్నతాధికారులు గుండెపోటు మరణం పై జిల్లా లెపర్సీ. టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి షేక్. ఖాదర్ వలీ సీతారామపురంలో గురువారం విచారణ చేపట్టారు. సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిబ్బంది మరియు బాధిత కుటుంబ సభ్యుల నుండి వివరణలు తీసుకుని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని విచారణ అధికారి తెలియజేశారు.





# స్మార్ట్ కిచన్ పరిశీలన... కడప నగర కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి.



కడప పెన్ పవర్ డిసెంబర్ 4.కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈ రోజు ఉదయం కడప మునిసిపల్ మెయిన్ స్కూల్‌లోని స్మార్ట్ కిచెన్‌ను సందర్శించారు. పర్యటన సందర్భంగా కమిషనర్ వంటగది, పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, అక్కడి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టారు. కిచెన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, శానిటేషన్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచాలని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు ఇచ్చారుతరువాత అక్కడి విద్యార్థులతో కమిషనర్ గారు మాట్లాడి, వారికి అందుతున్న భోజనం రుచి, నాణ్యత మరియు పరిశుభ్రతపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు వెల్లడించిన కొన్ని సమస్యలను వెంటనే గమనించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి ఆదేశించారు.నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని కమీషనర్ ఎన్.మనోజ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సిద్ధారెడ్డి, నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు ఎంపికైన ఎంవీఆర్ కళాశాల విద్యార్థిని ప్రవీణ



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 4,సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు గంగవరం మండలంలోని ఎంవీఆర్ డిగ్రీకళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి గురువారం తెలిపారు.ఈ నెల 15వ తేదిన చెన్నై ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (ఉమెన్) టోర్నమెంట్ నందు తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రవీణ ఎస్వీ యూనివర్సిటీ తరపున ఆడేందుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ యంవిఆర్ రెడ్డితో బాటు ప్రిన్సిపల్ లక్ష్మీసుధ,పిడి కిరణ్,అద్యాపక బృందం మరియు సహచర విద్యార్థులు అభినందించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా కలెక్టర్



చిత్తూరు, పెన్ పవర్ డిసెంబర్, 4 : జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు తెలియజేసారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య సేవలు, ధాన్యం సేకరణ, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్ కి వివరించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తిస్థాయిని పెంచేలా అధికారులు పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం కొను గోలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పూర్తిస్థాయిలో పారి శుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చూస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభు త్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తిస్థాయని పెంచేలా కృషి చేస్తున్నామని చెప్పారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ లో మీ భద్రత నాది భరోసా... "తుఫాన్ స్పెషల్ ఆఫీసర్"




పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 4:తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో పెళ్లకూరు మండలంలో ప్రభుత్వం ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా పెళ్లకూరు మండలానికి ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ, జిల్లా ఎస్ పి ఎల్ సుబ్బరాయుడు ఆదేశాలతో మండల తాసిల్దార్ హరికృష్ణ సమస్యాత్మక గ్రామాలకు తుఫాన్ స్పెషల్ అధికార్లను నియమించడం జరిగింది. ఈ క్రమంలోని పెళ్లకూరు మండల విద్యాశాఖ అధికారి (2) మించల శంకరయ్యను చెంబెడు పంచాయితీలోని ఎగువ తాగేలు గ్రామ ప్రజల సంరక్షణకు ఆయనను స్పెషల్ అధికారిగా నియమించిన నాటి నుండి వారి భద్రతే భరోసాగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ గ్రామంలోని ప్రజలందరకు ప్రభుత్వం హెచ్చరిస్తున్న ప్రమాద సూచికలను పాటించాలని తెలియజేశారు. వారికి అవసరమైన మందులను కూడా అందుబాటులో ఏర్పాటు చేశారు. గురువారం నాడు గ్రామ పరిసరాల్లో నీటి ప్రవాహం సంభవిస్తే ఎలాంటి ప్రమాదాలైనా ఉంటాయా లేదా అని గ్రామ పరిసరాలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను మండల స్థాయి అధికారులకు వివరిస్తూ సమస్యలు సద్దుమణికే వరకు మీ రక్షణ బాధ్యత నాదే అన్న రీతిలో గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతమైన చిల్లకూరు సచివాలయం లో పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి వారి భోజన వసతి సౌకర్యానికి కూడా కొంత నిధులను వ్యయం చేశారు. గ్రామస్థులకు ఈ సందర్భంగా విద్య యొక్క ప్రాధాన్యత, ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న పథకాలను గురించి వివరిస్తూ,ఆరోగ్యంగా ఉండాలంటే మన నివాస ప్రాంతాలతో పాటు గ్రామ పరిశుభ్రతకు కూడా సహకరించాలని వారికి విశదీకరించారు

### తుఫాను పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు

## పక్కాగా ఉండాలి-ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 4 :ద్విత్వ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు పక్కాగా ఏర్పాటు చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు.గురువారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరావాస కేంద్రంలో బాధితులతో చర్చించి అందుతున్న సహాయ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం తాగునీరు,అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిండుకుండలా ఉన్న చెంబెడు చెరువును పరిశీలించారు. చెరువు కట్ట తెగిపోకుండా తీసుకోవాల్సిన భద్రత చర్యలను అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, జీలపాటూరు సర్పంచ్ శివయ్య, నాయకులు మునేష్,సిద్దుల నాయుడు, మల్లు రెడ్డి,వేలూరు రమణయ్య,తదితరులు ఉన్నారు

## వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన బిల్డింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి




శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 4 :భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని , భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి డిమాండ్ చేశారు.స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కత్తి రవి, సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి మాట్లాడుతూ గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా వర్షాలు పడటంతో బిల్డింగ్ కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగింది కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డు , ఇన్సూరెన్స్, చట్టాల పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు లేబర్ గుర్తింపు కార్డు, ఈ శ్రమ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గతంలో వైసిపి ప్రభుత్వం నేడు టీడీపీ ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములు ను వెంటనే పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అలాగే ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే వారికి అందివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దివాకర్ సురేష్ రవికుమార్ రమేష్ గురవయ్య రమణయ్యభవన నిర్మాణ కార్మికులు , తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్, ప్రాణదాన ట్రస్ట్ లపై...టిటిడి ఈవో సమీక్ష



తిరుపతి పెన్ పవర్ డిసెంబర్ 4.:టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర విద్యాదానం ట్రస్ట్, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ లపై టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సనాతన ధర్మం, నైతిక విలువలు, భక్తిభావం, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై బోధన చేస్తే వారు ఆదర్శవంతమైన పౌరులుగా తయారౌతారన్నారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు తరుచుగా క్షేత్ర స్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలలో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ, అవసరమైన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారుటిటిడి బాల మందిరం, ఇతర పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు మరింత మెరుగైన ఉత్తీర్ణతా శాతం పెంచేలా నిపుణులతో శిక్షణ ఇప్పించాలన్నారు. అదేవిధంగా, శ్రవణం ప్రాజెక్ట్ పిల్లలకు శిక్షణ పూర్తి అయ్యాక వినికిడి యంత్రాలను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. టిటిడి ఆసుపత్రులలో రోగులకు ఆసుపత్రుల వారీగా మందుల కొరత ఎక్కడ వుంది, ఏ ఏ మందులు అవసరం ఉంది, రోగులకు అవసరమైన మందులను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా, ఆసుపత్రులలో రోగుల వ్యాధులలో తీవ్రమైన కేసులు, ప్రత్యేకమైన కేసులను నయం చేసేందుకు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ నుండి నిధులను ఉపయోగించాలన్నారు. టిటిడి ఆసుపత్రులలో ఔషధాల సరఫరా, ఔషధాల కొనుగోలు ప్రక్రియ, మౌళిక సదుపాయాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు 9 మంది సభ్యులతో కమిటి ఏర్పాటు చేసి నివేదిక తయారు చేయించాలన్నారు. తిరుమలలోని పిఏసీ – 5లో అవసరమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏఅండ్ సీఏవో శ్రీ ఓ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, బర్డ్ డైరెక్టర్ డా. జి. జగదీశ్, సీఎంవో డా. కుసుమ కుమారి, శ్రీ పద్మావతీ చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి, డీఈవో శ్రీ వెంకట సునీల్ తదితరలు పాల్గొన్నారు

## టిటిడి స్థానిక ఆలయాల్లో ఘనంగా కార్తీక దీపోత్సవం



తిరుమల పెన్ పవర్ డిసెంబర్ 4. టిటిడి స్థానిక ఆలయాలైన తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, నారాయణ వనంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, కార్వేటినగరంలోని శ్రీ రుక్విని సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామివారి ఆలయాల్లో గురువారం సాయంత్రం కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ కోదండరామాలయంలో కార్తీక దీపోత్సవం తిరుపతి శ్రీ కోదండరామాలయంలో గురువారం సాయంత్రం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.ఇందులో భాగంగా ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు. కాగా రాత్రి 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని శ్రీ పుండరీకవల్లి అమ్మవారి సన్నిధి నుండి ఆలయ మర్యాదలతో పడి, కార్తీకదీపం, నూతన వస్త్రాలను ఊరేగింపుగా శ్రీ కోదండరామాలయానికి తీసుకొచ్చారు. ఆ తరువాత దీపోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుశ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి ఆస్థానం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో....నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్లకు ఆస్థానం, ఆలయ నాలుగు మాడ వీధులలో తిరుచ్చి ఉత్సవంనిర్వహించారు.కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో .కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు.

### నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు,

## పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి..

### : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి,పెన్ పవర్ డిసెంబరు 4 : ఇటీవల నవంబర్, 14 మరియు 15, 2025 జరిగిన సి ఐ ఐ పార్టనర్ షిప్ సమ్మిట్ నందు తిరుపతి జిల్లా నందు పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు మరియు పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో 61 మంది %వీశీఖ% కుదుర్చుకోవడం జరిగిందని, ఈ ఒప్పందాల ద్వారా తిరుపతి జిల్లా నందు 43979 కోట్లు పెట్టుబడి మరియు 118194 ఉపాధి కల్పించబడుతుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సిఐఐ భాగస్వామ్యం సదస్సు పెట్టుబడిదారుల సమావేశం, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) పై సమీక్ష సమావేశం నిర్వహించారుజిల్లా కలెక్టర్.. కొత్తగా ఒప్పందం కుదుర్చుకున్న వివిధ కంపెనీలకు సంబంధించిన పెట్టుబడుదారులతో సమావేశమై వారితో చర్చించి వారికీ కావలసిన పూర్తి సదుపాయాలను త్వరిత గతిన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సింగిల్ డెస్క్ విధానంలో అక్టోబర్, 2025 నుండి 1821 పరిశ్రమలకు గాను 1755 అనుమతులు ఇచ్చామని మరో 56 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 13 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 77.45 లక్షల అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 2, విద్యుత్ సబ్సిడీ 9, వడ్డీ రాయితీ 1, స్టాంప్ డ్యూటీ 1, యూనిట్లకు ఆమోదించామని అని తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల పెట్టుబడిదారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ నగర్ సమస్యల పరిష్కారానికి ప్రజల వినతి:



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 4 :రాజీవ్ నగర్ ప్రాంతంలోని మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువకులు అందరూ ఏకమై సంతకాలు సేకరించి, తమ సమస్యలను వివరించేందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కలవడానికి తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజలు అక్కడే ఆయనను ఎదురుచూస్తూ, తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన జోక్యం అవసరమని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో, ఎమ్మెల్యే పి ఏ ప్రవీణ్ సూచన మేరకు ప్రజల వినతి పత్రాన్ని పట్టణ మైనారిటీ అధ్యక్షుడు మరియు రాజీవ్ నగర్ వాసి అయిన కరీం భాయ్ అందజేశారు. ఆయన ఈ సమస్యను తప్పక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు

### దిత్వా తుపాన్ తొ ప్రజా రవాణా

## దెబ్బతిన్నది : ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , డిసెంబర్ 4 :తొట్టంబేడు మండలం, కారకొల్లు గ్రామానికి కాలువ ఉధృతం గా ప్రవహించడం తొ వారం రోజులు గా రాకపోకలు నిలిపివేయడం తొ అక్కడ కి వెళ్లి సంబంధిత మంత్రివర్యులు తొ మాట్లాడి వీడియో కాల్ ద్వారా సమస్య ను మంత్రి వర్యులు కి వివరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిఅదేవిదంగా పెద్ద కన్నలి ఎస్ టి సెంటర్ నందు తిరిగి తుపాన్ వళ్ళ నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బొజ్జలస్థానిక నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ద్వారా ఎస్ టి కాలనీ వాసులకు అందించారు

### ఇరుగు పొరుగువారి

## హక్కులు. ఉద్యమం. జేఐహెచ్...



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 4 :ఆదర్శ పొరుగువారు–ఆదర్శ సమాజం అనే కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రజలలో తల్లిదండ్రులు,పొరుగువారిపట్ల మనం ఎలా వ్యహరించాలి, వారిపట్ల మనకున్న బాధ్యతల గురించి ముఖ్యంగా నేడు మానవ సమాజం ఎలా ఉందంటే? ఒక యాంత్రిక జీవనం సాగిస్తున్నారనడంలో ఎలాంటి అనుమానానికి ఆస్కారంలేదని తిరుపతి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు షేక్ అమీర్ బాష తెలిపారు. కావున ఈ మానవ సంభందాలు పటిష్టంగా ఉంటే సమాజం నందనవనంగా ఉంటుందనేది ప్రగాఢ విశ్వాసం. కనుక పట్టణంలోని స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులకు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహరించిన ప్రతి ఒక్కరికీ జమాతే ఇస్లామీ హింద్ సంస్థ తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇందులో పాల్గొన్న వారు. గంగాదరం, సతీష్, జితేంద్ర, పరమానందం, ముహమ్మద్, ముజమ్మిల్ అహ్మద్, దావూద్, షబ్బీర్, అబ్దుల్ నాశిర్, అక్బర్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించండి.



తిరుపతి/పెన్ పవర్ / డిసెంబర్ 4అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి ఈఎస్ఐ హాస్పిటల్స్ సమీపంలోని అన్న క్యాంటీన్లో కమిషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. టోకెన్ల క్రమపద్ధతిలో ఏ పూటకాపూట అందించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. నాణ్యత లోపిస్తే సంబంధిత క్యాంటీన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత్రలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆహార పదార్థల పంపిణీలో ఒకే సమయం పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

## నీళ్లు మోటార్లు సాయం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 4.పోతిరెడ్డి పాలెం చంద్రశేఖరపురం 20 గదులు ప్రాంతంలో నిన్న ఈరోజు ఉదయం కురిసిన భారీ వర్షానికి ఇళ్లల్లోకి నీళ్లు చేరడంతో స్థానిక ప్రజలు (జొన్నవాడ దేవస్థానం చైర్మన్) తిరుమూరు అశోక్ రెడ్డి అన్న ని కలిసి సమస్య చెప్పగా అన్న తక్షణమే స్పందించి నీళ్ల మోటర్ ని ఏర్పాటు చేసి నీళ్లని బయటకు కొట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో యద్దనపూడి నాగరాజా ఎంపీటీసీ వీఆర్వో అశోక్ గారు 87 బూత్ కన్వీనర్ ఇలపాక శివప్రసాద్ గారు గ్రామ ఉపాధ్యక్షులు వెన్నుపూస ఓబుల్ రెడ్డి స్థానికులు వనపర్తి వెంకటేశ్వర్లు ఏకల్లా చెంచురామయ్య ఏలూరు వెంకటేశ్వర్లు ఏలూరు కిష్టయ్య పాల్గొన్నారు

# ఒకే ఇంటినుంచి పోటీలో అత్తా కోడలు

**అదిలాబాద్: పెన్ పవర్:** ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది.. జిల్లాలో సర్పంచ్ ఎన్నికల పోటీలో ఒకే ఇంటి నుంచి అత్తా కోడళ్లు బరిలో నిలిచిన ఘటన చర్చనీయాంశం అవుతోంది... చదవుకోకున్నా తెలివితో పనిచేస్తానని అత్త చెబితే.. చదువుకున్న అమ్మాయిని గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోడలు అంటోంది.. ఇక అత్త కోడళ్ల పోటీ ఎలా ఉండబోతుందో అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.. ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామపంచాయతీ నుండి వాళ్లిద్దరూ నేనంటే నేను అంటూ పోటీకి దిగారు. మొదటి విడతలో నామినేషన్ కూడా వేసారు. ఇప్పుడు పోటీకి నేనంటే నేను సై అంటూ ముందుకు వెళ్తున్నారు ఈ అత్తా కోడళ్ళు.. ఒకే కుటుంబంలో వీరి పోటీని చూసి అందరూ ఆశ్చర్య పోతున్నారు. గ్రామానికి చెందిన నాగోరావు భార్య తోడసం లక్ష్మీ బాయి, కొడుకు భార్య తోడసం మహేశ్వరి లు సర్పంచ్ బరిలో నిలిచారు.. ఈసారి మా గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్ రావడం తో సంతోషంగా ఉందని, మా కుటుంబం నుండి ఇద్దరం మహిళలం పోటీచేస్తున్నామని, ఎవరిదీ వారే తమ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి గెలుపు ఎవరిని వరిస్తుందో, ఓటర్లు చదువుకున్న కోడలికి ఓటు వేస్తారో, లేదా సేవ చేస్తానంటున్న అత్తకు ఓటు వేస్తారో వేచి చూడాలి.... ఏది ఏమైనా ఒకే కుటుంబం నుండి ఇద్దరు మహిళలు పోటీ చేయడం పట్ల గ్రామంలో పెద్ద చర్చ మొదలైంది..

# హనుమకొండ జిల్లాలో ఇంట్రెస్టింగ్ గా మారిన సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

**హన్మకొండ: పెన్ పవర్:** హనుమకొండలో సర్పంచు అబ్యర్థుల ప్రచారం వినూత్నంగా మారింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు కొత్త కొత్త ఆలోచనలతో బరిలోకి అభ్యర్థులు దిగుతున్నారు. కమలాపూర్ మండలం నేరెళ్ళ గ్రామంలో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామానికి ప్రధాన సమస్యగా మారిన కోతులను తరిమేందుకు ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు కొత్త ప్రయోగం చేసారు. తమ అనుచరులకు ఎలుగుబంటి, చింపాంజీ వేషధారణ వేసి ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థులు శ్రీరామ్, నాగలక్ష్మి మునిగిపోయారు. ఎలుగుబంటి, చింపాంజీ వేషధారణలతో గ్రామంలో వినూత్న ప్రచారం కొనసాగుతోంది. కోతులను తరుముతూ ఓట్లు అభ్యర్థన, గెలిపిస్తే కోతుల సమస్య తీరుస్తామని హామీ ఇస్తున్నారు. నేరేళ్ల గ్రామంలో 1537 మంది ఓటర్లు ఉండగా, 11 తేదీన మొదటి విడత పోలింగ్ జరగనుంది.

# రాజకీయాలకు రజనీ గుడ్ బై



**గుంటూరు, డిసెంబర్ 4, పెన్ పవర్:** జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చేసరికి విడదల రజిని పొంగిపోయారు. జీవితాంతం రుణపడి ఉంటానని కూడా చెప్పుకొచ్చారు. అయితే జగన్ ఇప్పుడు ఆమెను నియోజకవర్గాల చుట్టూ తిప్పుతున్నారు. అయితే తిరిగి తిరిగి ఆమె ఇప్పుడు విసిగిపోతున్నారు. ఇక నియోజకవర్గం అంటూ జగన్మోహన్ రెడ్డికి చేతులెత్తి దండం పెడుతున్నారు. అదేంటి మంత్రిగా ఇచ్చేటప్పుడు రుణం తీర్చుకోలేనిది అన్నారు కదా.. అందుకే ఫలానా నియోజకవర్గానికి వెళ్లాల్సిందేనని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా విడదల రజిని కనిపించకుండా మానేశారు. మంత్రి పదవి ఇచ్చిన మాట సరే. కానీ ఈ నియోజకవర్గాల తిప్పుడు ఏంటి అని ప్రశ్నిస్తున్నారు రజిని. పార్టీ పెద్దలకు మొరపెట్టుకుంటున్నారు. ఇలా అయితే కుదరదు అని తేల్చి చెబుతున్నారు.అయితే రజిని వైఖరిలో వైసీపీ శ్రేణులు పెద్దగా మార్పు గమనించడం లేదు. ఎందుకంటే ఆమె మాట తెలుసు వారికి. సైబరాబాద్ మొక్కను సార్ నేను అంటూ చంద్రబాబును నమ్మించారు. అక్కడకు కొద్ది రోజులకే వైసీపీలోకి జంప్ చేశారు. టిడిపిలో ప్లేస్ కల్పించిన ప్రత్తిపాటి పుల్లారావుకే ఝలక్ ఇచ్చారు. పోనీ మంచి నిర్ణయమే తీసుకున్నారు. ఇలా వెళ్లారో లేదో ఎమ్మెల్యే అయ్యారు. అక్కడకు కొద్ది రోజులకే ఈ రాష్ట్రానికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి అధికారాన్ని చలాయించారు. అయితే ఇంతటి అవకాశం కల్పించిన జగన్మోహన్ రెడ్డి ఆమెను గుంటూరుకు వెళ్ళమని ఆదేశించడమే తరువాయి వెళ్లారు. కానీ ఘోర పరాజయం ఎదురు కావడంతో తన చిలకలూరిపేటకు వచ్చేసారు.అయితే చిలకలూరిపేటలో వద్దు ఈసారి రేపల్లెకు వెళ్ళండి అంటూ రజనీకి ఆదేశాలు ఇచ్చారు జగన్. అయితే మొన్ననే గుంటూరు వెళ్లాను కదా సార్.. రేపల్లె వెళ్లలేను అంటూ సెలవిచ్చారు రజిని. అయితే జగన్మోహన్ రెడ్డి మాటకు ఎదురు చెప్పేసరికి ఆయనకు ఆగ్రహం వచ్చిందట. పోనీ ఏదైనా ఇతర పార్టీలో చేరుదాము అంటే రజనీకి ఆప్షన్ లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే రేపల్లె వెళ్లాలి. అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదు. కక్కలేక మింగలేక రజిని సతమతమవుతున్నారు. రేపల్లె వెళ్లడం లేదు.. ఉన్న చిలకలూరిపేటలో కనిపించడం లేదు. ఎందుకు వచ్చింది గొడవ అంటూ మళ్ళీ సైబరాబాద్ నీడకు వెళ్ళిపోయారంటూ సెటైర్లు పడుతున్నాయి. చూడాలి ఆమె రాజకీయ ప్రయాణం ఎలా ఉంటుందో?

# జగన్ విమాన ఖర్చుల గోల...



**విశాఖపట్టణం, డిసెంబర్ 4, పెన్ పవర్:** ఏపీలో నేతల విమాన ప్రయాణాలు, విదేశీ పర్యటనల ఖర్చుకు సంబంధించిన రచ్చ నడుస్తోంది. ప్రైవేటు పర్యటనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఖర్చులు చూపించారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార కూటమిని టార్గెట్ చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పర్యటనలు, విమాన ఖర్చులు ఇవి అంటూ సాక్షి మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే వాటికి పక్కా ఆధారాలు చూపించలేకపోతున్నారు. అయితే ఆధారాలతో తెలుగుదేశం కౌంటర్ ఇస్తుండడం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. సోషల్ మీడియాలో ఇదే వైరల్ అంశంగా మారింది.ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి లోకేష్ పై దృష్టి పెట్టింది. గడిచిన 18 నెలల కాలంలో చాలాసార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు లోకేష్. ఆపై తరచూ హైదరాబాద్ వెళుతూ వస్తున్నారు. ఢిల్లీ పర్యటనలకు సైతం వెళ్తున్నారు. అయితే ఈ విమాన ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరిస్తోందని సాక్షి మీడియాలో పతాక శీర్షిక కథనాలు వచ్చాయి. దీనిపై టిడిపి కూడా ఘాటుగానే స్పందించింది. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి సోషల్ మీడియాలో పెట్టారు. గడిచిన 18 నెలల కాలంలో లోకేష్ చాలా పర్యటనలకు వెళ్లారని.. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు అన్నది తెలుగుదేశం పార్టీ మాట. అయితే ఫ్యాక్ట్ చెక్ సైతం ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పింది. లోకేష్ విమాన ఖర్చులన్నీ ఆయనే సొంతంగా భరిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. చివరకు ప్రభుత్వంతో పాటు అధికారిక కార్యక్రమాలకు హాజరైన క్రమంలో సైతం లోకేష్ సొంత ఖర్చులను భరిస్తున్నారు.లోకేష్ తో పాటు కూటమి పెద్దల విషయంలో వైసిపి చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పాలని భావించింది తెలుగుదేశం. ఐదేళ్ల వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి విమాన ఖర్చులు సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకుందట. ఐదేళ్ల కాలంలో 222 కోట్ల రూపాయలు విమాన ఖర్చులకోసం రాష్ట్ర ప్రభుత్వం భరించింది అంటూ సోషల్ మీడియాలో టిడిపి ప్రచారం చేయడం ప్రారంభించింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నోరు తెరవడం లేదు. వైసీపీ హయాంలో జగన్మోహన్ రెడ్డి పది కిలోమీటర్ల దూరాన్ని సైతం హెలిక్యాప్టర్ పై వెళ్లినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అదేం తప్పు కాదు కదా అన్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు చెప్పేవారు. ఇప్పుడు లోకేష్ విషయంలో దుష్ప్రచారం జరగడంతో దానిపై క్లారిటీ ఇస్తూ టిడిపి ఈ కొత్త ప్రచారానికి తెర తీసింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బదనం అయినట్టు కనిపిస్తోంది.

# నక్ష పథకానికి రూ.125 కోట్లు

**విజయవాడ, డిసెంబర్ 4పెన్ పవర్:**
ఏపీకి కేంద్రం మరో శుభవార్త వినిపించింది. నక్ష కార్యక్రమం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష కార్యక్రమం అమలులో చూపిన ప్రగతికి గానూ.. రూ.125 కోట్లు కేటాయించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు నక్ష కార్యక్రమం కింద పట్టణాలు, నగరాల్లో పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు మంజూరు చేస్తారు. ఏపీలోని పది ప్రాంతాల్లో ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మరో శుభవార్త అందించింది. ఏపీకి రూ. 125 కోట్లు మంజూరు చేసింది. నక్షా కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ.125 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష, శాసి కార్యక్రమాల కింద పట్టణ భూసమీకరణ వ్యవస్థ ఆధునీకరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చూపిన ప్రగతిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ రూ.125 కోట్లు నిధులు మంజూరు చేసినట్టు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పది పట్టణ స్థానిక సంస్థల్లో చూపిన పురోగతిని గుర్తించి ఈ నిధులు మంజూరు చేసినట్లు.. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు.మరోవైపు నక్ష కార్యక్రమం కింద ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీచేస్తారు. ఈ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పది మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది.ఈ ప్రాంతాల్లో 2026 మార్చి ఆఖరి నాటికి ప్రాజెక్టు పూర్తిచేసి పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తారు. అనంతరం రెండో విడతలో రాష్ట్రంలోని మరికొన్ని పట్టణాలకు ఈ ప్రాజెక్టును విస్తరిస్తారు. మరోవైపు పైలెట్ ప్రాజెక్టు కోసం ఏపీలోని అనంతపురం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ, ఏలూరు, కర్నూలు, తిరుపతి, మంగళగిరి–తాడేపల్లి, కుప్పం మున్సిపాలిటీని ఎంపిక చేశారు.భారత ప్రభుత్వం నగరాలు, పట్టణాల్లో భూ రికార్డులను ఆధునీకరించడానికి, రికార్డులను సమగ్రపరచడానికి ప్రారంభించిన పైలట్ కార్యక్రమం. పట్టణ ప్రణాళికను మెరుగుపరచడంతో

పాటుగా.. వివాదాలను తగ్గించేందుకు, ఖచ్చితమైన, నవీనమైన, GIS–ఇంటిగ్రేటెడ్ డేటాబేస్‌లను సృష్టించడం ఈ కార్యక్రమం లక్ష్యం. అలాగే భూమి సంబంధిత వివాదాలు, మోసాలను తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు.మరింత ఖచ్చితమైన రికార్డుల ద్వారా మున్సిపల్ ఆదాయ సేకరణను మెరుగుపరచడంలో సహాయపడటం కూడా ఓ ఉద్దేశం. 27 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలోని పట్టణ ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్వే ఆఫ్ ఇండియా, NICSI, ఇతర సంస్థల సాంకేతిక సహకారం అందిస్తున్నాయి.

# ఆశా కిరణమేనా... విశాఖ నుంచి వర్క్

**విజయవాడ, డిసెంబర్ 4,పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని.. ఇకపై ప్రజలతోనే తన ప్రయాణమని ఆమె ప్రకటించడంతో అంచనాలు ఏర్పడ్డాయి. రాజకీయాల్లోకి వస్తారా లేదా అనేదానిపై తాజాగా ఆశా కిరణ్ స్పష్టతనిచ్చారు. వచ్చే మూడేళ్ల పాటు తన సేవా కార్యక్రమాలు, పనితీరును అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధా రంగ మిత్ర మండలి పెద్దల సూచలన మేరకు రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికైతే జకీయాల్లోకి రావడం లేదని, ఏ పార్టీలో చేరడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లోకి మరో వారసురాలు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం అయింది. ఇటీవల వంగవీటి రంగా విగ్రహానికి నివాళు లు అర్పించిన తర్వాత.. ఆయన కుమార్తె ఆశా కిరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇకపై తాను రంగా ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. గత కొంత కాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్నానని.. ఇకపై తన పూర్తి ప్రయాణం ప్రజలతోనే ఆశా కిరణ్ చెప్పారు. ఇకపై విజయవాడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీంతో ఆమె రాజకీయాల్లోకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తన పొలిటికల్ ఎంట్రీపై ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు.వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రంగనాడు' పేరుతో డిసెంబరు 26న విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్‌ను రంగ ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆశా కిరణ్.. రాధా రంగ మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా అనిపిస్తోందన్నారు. రంగనాడు.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరిగుతోందన్నారు. ఇది రంగా అభిమానులు కోసం నిర్వహించే సభ అని.. అన్ని పార్టీల్లో ఉన్న రంగా అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. చేయి చేయి కలుపు చేజారదు అంటూ తన తండ్రి రంగా చెప్పేవారని.. ఇప్పుడు అదే నినాదంతో రాధారంగ మిత్ర మండలిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని ఆశా కిరణ్ అన్నారుఈ సందర్భంగా తన పొలిటికల్ ఎంట్రీపై వంగవీటి ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు. రాజకీయ అరంగేట్రంపై ఇప్పటివరకు ఎలా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇక్కడికి రాధారంగ మిత్ర మండలి తరఫున పనిచేయడానికి మాత్రమే వచ్చానన్నారు. తనకు ఇప్పుడు ఏ పార్టీతో సంబంధం లేదని, చారిటీ కింద రాధారంగ మిత్ర మండలి పని చేస్తుందని తెలిపారు. తన రాజకీయ నిర్ణయం ఏమైనా ఉంటే తర్వాత చెబుతానన్నారు. అందుకే ఎటువంటి రాజకీయ ప్రకటన చేయడం లేదని.. ఏ పార్టీ లో చేరడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ప్రజలకు తన వంతుగా సేవ చేస్తానని, రాధా రంగ మిత్ర మండలి కార్యక్రమం విస్తృతం చేస్తామని చెప్పారు. వచ్చే మూడేళ్లు తన పని తీరు, సేవా కార్యక్రమాలను అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధారంగ మిత్ర మండలి పెద్దల ఆదేశాలు, సూచనల ప్రకారం తన రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు.తన సోదరుడు వంగవీటి రాధాకృష్ణతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆశా కిరణ్ తెలిపారు. అనవసరంగా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విశాఖలో జరిగే సభకు వంగవీటి రాధాకృష్ణను కూడా ఆహ్వానించారని చెప్పారు.

# ఆ మూడు లెక్కేంటీ...

**గుంటూరు, డిసెంబర్ 4, పెన్ పవర్:**
అమరావతి పరిధిలోని పలు గ్రామాలు మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోకి వచ్చాయి. ఇకపై ఈ గ్రామాల్లో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు కమిషనర్ ఆమోదం తప్పనిసరి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుతో పనులు వేగవంతం అవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల ఆధునికీకరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాలు మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ కిందకు వెళ్లిపోయాయి. ఇకపై ఈ గ్రామాల్లోని ప్రజలు మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు తీసుకోవాలి. ఈ మేరకు అధికారాలను కమిషనర్‌కు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి పరిధిలోని పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలు మినహా అన్ని గ్రామాలు పరిధిలోకి వచ్చాయి. సీఆర్‌డీఏ కార్యనిర్వాహక కమిటీ ఈ ప్రతిపాదనను ఆమోదించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇంతకుముందు మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పలు అనుమతులకు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కమిషనర్‌కే సంక్రమించాయి. ఈ మార్పుతో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనుల ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ అధికారాల బదలాయింపుతో స్థానిక ప్రజలకు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇకపై కమిషనరే అన్ని అనుమతులను మంజూరు చేస్తారు. ఇది అమరావతి అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.ఇకపై అమరావతి పరిధిలోని గ్రామాల ప్రజలు.. భవన నిర్మాణాలు, లే అవుట్లకు అనుమతుల్ని %మీవీజ% నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటుగా సఆమోదిత లేఔట్లలో ప్లాట్ల విభజన, టీడీఆర్ బాండ్లతో అదనపు అంతస్తుల ఏర్పాటు, క్వారీలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) జారీ, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీ జారీ, పెట్రోల్ బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లకు ఎన్‌వోసీతో పాటుగా మిగిలిన మినహాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాల్సిందే' అంటున్నారు.మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్‌కు సంబంధించి అమృత్ 2.0 పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం ఈ పనులకు సంబంధించి తాజాగా మరోసారి టెండర్లు పిలుస్తోంది. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో బిడ్లు మొదలయ్యాయి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పనులు పట్టించుకోలదేనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో పాత ధరలతో టెండర్లు పిలిచింది.. దీంతో కాంట్రాక్టర్‌లు ఆసక్తిగా లేరు. ఈ క్రమంలో రివైజ్డ్ ధరలతో మరోసారి టెండర్లు పిలుస్తున్నారు.ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రూ.1,038 కోట్ల విలువైన 86 అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల్లో నీటి సరఫరా, సీవేజ్ మేనేజ్‌మెంట్, పార్కుల అభివృద్ధి వంటివి ఉన్నాయి. పన్నులు, జీఎస్టీ, సీనరేజి ఛార్జీలతో కలిపి మొత్తం వ్యయం రూ.1,595 కోట్లుగా అంచనా వేశారు. టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 వరకు గడువు ఉంది. 27న ప్రైస్ బిడ్స్ తెరుస్తారు. ఈ 86 పనుల్లో 31 నీటి సరఫరాకు సంబంధించినవి. మరో 6 పనులు సీవేజ్ మేనేజ్‌మెంట్ (మురుగునీటి నిర్వహణ) కోసం కేటాయించారు. మిగిలిన 49 పనులు పచ్చదనం, పార్కుల అభివృద్ధికి ఉద్దేశించినవి.

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే పనులు షురూ



**గుంటూరు, డిసెంబర్ 4,పెన్ పవర్:**
లైంది. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. అంతేకాదు, మచిలీపట్నం–నర్సాపురం, రేపల్లె–బాపట్ల మధ్య కొత్త లైన్లు, గూడూరు–విజయవాడ మధ్య నాలుగో లైన్, విజయవాడ బైపాస్ లైన్ల పనులు కూడా రానున్నాయి. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోంది. రైల్వే లైన్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది.. కొత్త రైల్వే లైన్లపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. మచిలీపట్నం–రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ (వివరాల ప్రాజెక్ట్ నివేదిక) తయారీ కోసం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది, 2026–27 బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును చేరుస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధమవుతోందని.. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏపీలోరేపల్లె–మచిలీపట్నం రైల్వే లైన్ కీలకమైన ప్రాజెక్ట్ అని.. దీనికి ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. డీపీఆర్ తయారీతో పాటు, మచిలీపట్నం–నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె–బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం చేపడతామన్నారు. గూడూరు–విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి–దుగ్గిరాల)ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.విజయవాడ–తెనాలి మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం వేగంగా జరుగుతోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ – గుంటూరు జిల్లా దుగ్గిరాల మధ్య కొత్త రైల్వే లైన్నిర్మాణం కోసం ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా జిల్లా గుడివాడ, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం మధ్య అదనపు రైల్వే లైన్ల కోసం (డబ్లింగ్) పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2014కు ముందు రైల్వే బడ్జెట్ కేవలం రూ.886 కోట్లు మాత్రమే ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకంగా రూ.9,417 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించామన్నారు.2009 నుంచి 2014 మధ్యకాలంలో కేవలం 363 కిలోమీటర్ల ట్రాక్‌లు మాత్రమే కొత్తగా అందుబాటులోకి వచ్చాయన్నారు కేంద్రమంత్రి. అయితే, 2014 నుంచి 2025 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్‌లు ప్రారంభమయ్యాయన్నారు.

'ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి రాష్ట్రంలో ప్రస్తుతం 12 కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, 27 లైన్ల డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ కలిపి 4,498 కిలోమీటర్ల పొడవు ఉంటాయి. వీటి కోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో (పూర్తిగా లేదా పాక్షికంగా) 15 కొత్త రైల్వే లైన్లు, 49 లైన్ల డబ్లింగ్ పనుల కోసం 64 సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలు పూర్తయితే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ పనులన్నీ కలిపి మొత్తం 6,967 కిలోమీటర్ల పొడవు ఉంటాయి' అని కేంద్రమంత్రి తెలిపారు.

# వసీమ్ అక్రమ్ రికార్డును అధిగమించిన మిచెల్ స్టార్క్

## అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా సరికొత్త చరిత్ర

### యాషెస్ రెండో టెస్టులో హ్యారీ బ్రూక్‌ను ఔట్ చేసి 415వ వికెట్ తీసిన స్టార్క్

### స్టార్క్‌ను అభినందిస్తూ పాక్ దిగ్గజం వసీం అక్రమ్ ట్వీట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పాకిస్థాన్ పేస్ దిగ్గజం వసీం అక్రమ్ పేరిట దశాబ్దాలుగా ఉన్న రికార్డును బద్దలు కొట్టి, టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ఎడమచేతివాటం బౌలర్‌గా అగ్రస్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్‌తో బ్రిస్బేన్‌లో గురువారం ప్రారంభమైన యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆటలో స్టార్క్ ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (31)ను రెండో స్లిప్‌లో స్టీవ్ స్మిత్ క్యాచ్ ద్వారా ఔట్ చేసి స్టార్క్ తన 415వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. దీంతో 414 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న వసీం అక్రమ్‌ను వెనక్కి నెట్టాడు. విశేషమేమిటంటే, స్టార్క్ తన 102వ టెస్టులోనే ఈ మైలురాయిని చేరుకోగా, అక్రమ్ 104 టెస్టుల్లో 414 వికెట్లు తీశాడు. తన రికార్డును స్టార్క్ అధిగమించడంపై వసీం అక్రమ్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "సూపర్ స్టార్క్! నిన్ను చూసి గర్వపడుతున్నా. నీ కఠోర శ్రమకు ఇది ప్రతిఫలం. నా రికార్డును నువ్వు అధిగమించడం నాకు సంతోషంగా ఉంది.

నీ కెరీర్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని అభినందించాడు.

ప్రస్తుతం ఆల్-టైమ్ వికెట్ టేకర్ల జాబితాలో 16వ స్థానంలో ఉన్న స్టార్క్, ఇదే మ్యాచ్‌లో హర్భజన్ సింగ్ (417), షాన్ పొలాక్ (421) రికార్డులను కూడా అధిగమించే అవకాశం ఉంది. ఈ పింక్ బాల్ టెస్టులో ఆరంభంలోనే స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బతీశాడు. బెన్ డకెట్ (0), ఓల్లీ పోప్ (0)లను పెవిలియన్‌కు పంపాడు.

# కోహ్లీ, రోహిత్‌ల జోలికి రావొద్దు.. రవిశాస్త్రి వార్నింగ్!

- విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో ఆడుకోవద్దని రవిశాస్త్రి హెచ్చరిక
- వారిద్దరూ వన్డే ఫార్మాట్‌లో దిగ్గజాలని కితాబు
- కోహ్లీ, రోహిత్‌లు ఫామ్‌లోకి వస్తే చాలామంది కనుమరుగవుతారని కామెంట్
- సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఉద్దేశించే శాస్త్రి ఈ వ్యాఖ్యలు చేశారంటున్న విశ్లేషకులు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చపై భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వారి కెరీర్‌తో ఆడుకోవాలని చూస్తున్నారంటూ కొందరికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వన్డే ఫార్మాట్‌లో దిగ్గజాలైన కోహ్లీ, రోహిత్‌ల విషయంలో అనవసరంగా తలదూర్చవద్దని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ... "విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డేల్లో దిగ్గజాలు. అలాంటి స్థాయి ఉన్న ఆటగాళ్లతో మీరు ఆడుకోవద్దు" అని అన్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ ఇద్దరి స్థానంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో శాస్త్రి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. టెస్టులు, టీ20 క్రికెట్ నుంచి ఇప్పటికే వారు రిటైర్ అయిన నేపథ్యంలో వారి ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. ఈ ఇబ్బందులు సృష్టిస్తోంది ఎవరని ప్రశ్నించగా, "కొంతమంది చేస్తున్నారు. నేను చెప్పేది అంతే. ఒకవేళ ఆ ఇద్దరి మైండ్ సెట్ కుదురుకుని, సరైన బటన్ నొక్కితే, చుట్టూ ఉన్నవాళ్లంతా కనుమరుగైపోతారు" అని ప్రభాత్ ఖబర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శాస్త్రి ఘాటుగా సమాధానమిచ్చారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, టీమ్ మేనేజ్‌మెంట్‌ను ద ఉద్దేశించే శాస్త్రి పరోక్షంగా ఈ హెచ్చరికలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మ్యాచ్ ప్రాక్టీస్ లేకపోవడం వల్ల 2027 ప్రపంచకప్‌కు వారి ఎంపిక కష్టమవుతుందని విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఆడాలని బీసీసీఐ సూచించగా, రోహిత్ అంగీకరించాడు. మొదట విముఖత చూపిన కోహ్లీ కూడా సెలక్టర్ల ఒత్తిడితో ఆడేందుకు ఒప్పుకున్నాడు.

# హార్దిక్ పాండ్యా క్రేజ్ మాములుగా లేదుగా.. ఫ్యాన్స్ తాకిడితో మ్యాచ్ వేదికనే మార్చేశారు!

- హార్దిక్ పాండ్యా కోసం వెల్లువెత్తిన అభిమానులు
- భద్రతా కారణాలతో దేశవాళీ మ్యాచ్ వేదిక మార్పు
- జింఖానా గ్రౌండ్ నుంచి రాజీవ్ గాంధీ స్టేడియానికి తరలింపు
- గాయం నుంచి కోలుకుని బరిలోకి దిగిన హార్దిక్ సర్
- గత మ్యాచ్‌లో పిచ్‌పైకి దూసుకొచ్చిన ఫ్యాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందో మరోసారి స్పష్టమైంది. పాండ్యా పునరాగమనంతో అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా బరోడా-గుజరాత్ మధ్య హైదరాబాదులో జరగాల్సిన మ్యాచ్ వేదికను నిర్వాహకులు మార్చాల్సి వచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ మ్యాచ్‌ను జింఖానా గ్రౌండ్ నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే రాజీవ్ గాంధీ స్టేడియానికి తరలించారు. గాయం నుంచి కోలుకుని బరిలోకి దిగిన హార్దిక్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. జట్టు హోటళ్లు, ప్రాక్టీస్ నెట్స్, టికెట్ కౌంటర్ల వద్ద జనం ఊహించని రీతిలో గుమిగూడారు. అంతకుముందు పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో కొందరు అభిమానులు హార్దిక్‌ను కలిసేందుకు పిచ్‌పైకి దూసుకురావడంతో ఆటకు పలుమార్లు అంతరాయం కలిగింది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన నిర్వాహకులు, ఆటగాళ్ల భద్రత, మ్యాచ్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. "హార్దిక్ పాండ్యాపై అభిమానం నమ్మశక్యంగా లేదు. మా అంచనాలను మించి అభిమానులు వస్తున్నారు. భద్రత, మ్యాచ్ నిర్వహణ సజావుగా సాగేందుకే వేదికను మార్చాం" అని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఆసియా కప్‌లో గాయపడిన హార్దిక్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్‌లకు దూరమయ్యాడు. బీసీసీఐ నుంచి అనుమతి పొందిన తర్వాత తన సోదరుడు కృనాల్ పాండ్యా కెప్టెన్సీలోని బరోడా జట్టుతో కలిశాడు. ఇక, ఇవాళ జరిగిన మ్యాచ్‌లో బరోడా 8 వికెట్ల తేడాతో గుజరాత్‌పై ఘనవిజయం సాధించింది. రాజ్ లింబానీ (3/5) రాణించడంతో గుజరాత్‌ను 70 పరుగులకే కట్టడి చేసిన బరోడా, కేవలం 6.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.



కృతి శెట్టి పవర్‌ఫుల్ ఎత్నిక్ లుక్

# 'ఆంధ్ర కింగ్ తాలూకా'ను ఓటీటీ దెబ్బ కొట్టిందా?



మంచి సినిమాగా పేరు తెచ్చుకున్నా.. రివ్యూలు, పబ్లిక్ టాక్ బాగున్నా 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా అనుకున్నంతగా ఆడకపోవడం మీద ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద చర్చే జరుగుతోంది. రామ్ లేక లేక మంచి సినిమా ఇస్తే చూడరేంటి అంటూ అభిమానులు ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ.. 'టీఎఫ్ఐ ఫెయిల్డ్ హియర్' అనే ట్యాగ్‌ను కూడా జోడించారు. దాని మీద రామ్ సైతం నిన్నటి సక్సెస్ ప్రెస్ మీట్లో స్పందించాడు. ప్రేక్షకులను తప్పుబట్టలేమని.. వాళ్లు మంచి సినిమాను ఎప్పుడూ ఫెయిల్ చేయరని అన్నాడు. ఈ సినిమాకు తక్కువ కలెక్షన్లు వస్తాయని తాము ముందే ఊహించామని రామ్ ఈ సందర్భంగా చెప్పాడు. నిర్మాతలు కూడా ఇదే రకంగా మాట్లాడారు. వాళ్లందరూ ఒక విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ సీజన్ అయిన నవంబరులో ఈ సినిమాను రిలీజ్ చేయడం తప్పని అన్నారు. వెంకటేష్ లాంటి పెద్ద స్టార్‌తో తాను కలిసి నటించిన 'మసాలా' చిత్రాన్ని నవంబరులో రిలీజ్ చేయడం వల్ల ఓపెనింగ్స్ కూడా రాకపోవడాన్ని రామ్ ఈ సందర్భంగా ప్రస్తావించాడు కూడా. ఐతే నవంబరు ఇంత బ్యాడ్ సీజన్ అని తెలిసి కూడా 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఆ నెలలోనే సినిమాను ఎందుకు రిలీజ్ చేసింది అన్నది ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్న విషయం. కానీ విధి లేకే టీం అలా చేసిందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ రోజుల్లో కొత్త సినిమాల రిలీజ్ డేట్లను ఓటీటీ సంస్థలు నిర్దేశిస్తున్నాయి. ముందుగా డిజిటల్ రిలీజ్ స్లాట్ ఫిక్స్ చేసి.. అందుకు అనుగుణంగా థియేట్రికల్ రిలీజ్ డేట్ నిర్ణయించుకునేలా చేస్తున్నాయని.. ముందే డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్‌కు అమ్మేసిన మైత్రీ వాళ్లు.. వాళ్లు చెప్పిన ప్రకారమే మరో ఆప్షన్ లేక నవంబరు చివరి వారంలో సినిమాను రిలీజ్ చేశారని అంటున్నారు. ఇలా తప్పక నవంబరులో రిలీజ్ చేసి థియేట్రికల్ రెవెన్యూను దెబ్బ తీసుకున్నారని.. ఒకవేళ క్రిస్మస్ లాంటి టైంలో రిలీజ్ చేస్తే సినిమాకు కచ్చితంగా మెరుగైన వసూళ్లు వచ్చేవని ట్రేడ్ పండిట్లు అభిప్రాయపడుతున్నారు.



నేహా శెట్టి కేసరి ఇష్క్ మిమ్మల్ని గగ్గోలు చేస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com